

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

బుధవారం | 14 | జనవరి | 2026 | పేజీలు : 19




# సంబరాల పండుగొచ్చే

సంక్రాంతి పండుగ షురూ

మూడు రోజుల ముచ్చటైన పండుగ

నేడు భోగి, రేపు సంక్రాంతి, ఎల్లుండి కనుమ

వాకిళ్లలో ఆకట్టుకోనున్న రంగ వల్లులు

ప్రతి ఇంటా పిండి వంటల ఘుమ ఘుమలు

పతంగులతో చిన్న , పెద్దల సందడి

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జనవరి 13, మేజర్ న్యూస్, ఉత్సవంలా జరుపుకొనే పండుగ సంక్రాంతి రానే వచ్చింది. ఇంటింటా సంబురాలు తీసుకొచ్చింది. ఉమ్మడి జిల్లా అంతటా పండుగ శోభ సంత రించుకుంది. ఉమ్మడి జిల్లా మిగతా 5లో..

# కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా: బండి సంజయ్

కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామిని దర్శించుకున్న బండి సంజయ్



8 లో

# సమ్మక్క-సారలక్క జాతరను కుంభమేళాకు మించి ఘనంగా నిర్వహించాలి

మేడారం జాతరకు మూడు కోట్ల మంది భక్తులు వచ్చే అవకాశం

250 కోట్లకు పైగా నిధులతో పనులు

సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పర్యవేక్షణ

రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీతక్క



5 లో

# మానుకోట కాంగ్రెస్‌కు కంచుకోట



2 లో

పేదవాడి కళ నెరవేర్చిన ఇందిరమ్మ ప్రభుత్వం

ఓటు అడిగే అర్హత కాంగ్రెస్ కే ఉంది.. బిఆర్ఎస్‌కు లేదు

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి..

ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి

## వరంగల్ నగరాన్ని అభివృద్ధి పథంలో తీర్చిదిద్దడమే కొండా దంపతుల లక్ష్యం

మంత్రి కొండా సురేఖ



8లో..

## సమస్యల పరిష్కారానికి వారధిగా

# నేటి దినపత్రిక సూర్య



2 లో






# నేడు వనదేవతల మహా ఘట్టాలు ఆరంభం



తాడ్వాయి జనవరి 13మేజర్ న్యూస్ సూర్య : ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర ఈ జాతరకు తెలుగు రాష్ట్రాల నుంచి కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తారు.కనుక ఈ పండుగ మొదటి ఘట్టం గుడిమేలిగే పండుగ ఆదివాసీల మిగతా 2లో..

### సమస్యల పరిష్కారానికి వారధిగా

# నేటి దినపత్రిక సూర్య

### కొత్తకొండలో 'సూర్య' వార్షిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి



భీమదేవరపల్లి, జనవరి 13(మేజర్ న్యూస్ సూర్య):ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలిచే బాధ్యతాయుత పాత్రను నేటి దినపత్రిక సూర్య మరింత బలంగా నిర్వర్తించాలని కరీంనగర్ ఎంపీ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆకాంక్షించారు. మంగళవారం కొత్త కొండ శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో 'సూర్య' దినపత్రిక వార్షిక క్యాలెండర్ను స్థానిక నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను సకాలంలో గుర్తించి, అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో సూర్య దినపత్రిక ముందువరుసలో నిలుస్తోందని అభినందించారు. సమస్యల పరిష్కారానికి దోహదపడే విధంగా వార్తలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే కాకుండా, పాలనలో పారదర్శకత పెంపొందించడంలో పత్రికల పాత్ర కీలకమని పేర్కొన్నారు. నిజాలను నిగ్గు తేల్చి, సమాజానికి సరైన దిశను చూపడంలో పత్రికలు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో మీడియా నాలుగో స్థంభమని గుర్తు చేసిన ఆయన, ప్రజల హక్కుల పరిరక్షణతో పాటు అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించడంలో దినపత్రికల కృషి ప్రశంసనీయం అన్నారు. సూర్య పత్రిక భవిష్యత్తులోనూ ఇదే నిబద్ధతతో ప్రజల గొంతుకగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు రామోజు శ్రీనివాస్, నాయకులు పైడిపల్లి పృథ్వీరాజ్, సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, ఆలయ చైర్మన్ బొజ్జపూరి అశోక్ ముఖర్జీతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మేడారం జాతరకు వస్తున్న భక్తులకి టోల్ రుసుము మినహాయించాలి

### ములుగు జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్, ములుగు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి బడే నాగజ్యోతి




ములుగు, సూర్యప్రతినిధి జనవరి 13 (మేజర్ న్యూస్): మేడారం సమ్మక్క సారలమ్మ తల్లుల జా తరకు తరలివచ్చి భక్తుల వాహనా లకు టోల్ రుసుము నుండి మిన హాయింపు ఇవ్వాలని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇ న్చార్జ్ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ నాగజ్యోతి కోరారు. మం గళవారం ఈ మేరకు నాగ జ్యోతి పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఆసి యా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర అయినటు వంటి తెలంగాణ కుంభమేళగా పిలుచుకునే మేడారం జాతర సమీపిస్తున్న సందర్భంగా ఇప్పటి నుండే భక్తుల తాకిడి పెరుగుతుందని, ములుగు జిల్లా జవహర్ నగర్ దగ్గరున్న టోల్ గేట్ తో పాటు జాతర దారిలో ఉన్న ఇతర టోల్ గేట్ల వద్ద జాతరకు వస్తున్న భక్తులకు టోల్ రుసుమును చెల్లించే దగ్గర వాహనాలు ఎక్కువ సేపు వేచి ఉండాల్సి వస్తుంది. దాని వల్ల ట్రాపిక్ అంతరాయం కూడా జరుగుతుంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని ఏది అయితే సంక్రాంతి పండుగ సందర్భంగా ఆంధ్రా వెళ్తున్న వాళ్ళకి ఎలాగైతే టోల్ రుసుమును మినహాయించారో మేడారం జాతర కు వస్తున్న భక్తులకి కూడా టోల్ రుసుమును జాతర సందర్భంగా ఎత్తివేయాలి అని బడే నాగజ్యోతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# నేడు వనదేవతల మహా ఘట్టాలు ఆరంభం

మొదటి పేజీ తరువాయి..

ఆరాధ్యం సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దిరాజు ,గోవిందరాజుల పండగ నేడు బుధవారం తోప్రారంభం.ఆదివాసి ఆచార సంప్రదాయాలతో ప్రకారం పూజా విధానాన్ని పూజారులు నిర్ణయించారు.నేడు మేడారం, కన్నెపల్లి, పూనుగొండ్ల కామారం, కొండాయి తదితర గ్రామాలలో మండమెలిగే పండుగతో మొదటి ఘట్టం ప్రారంభం.నేడు ఆయా గ్రామాల్లోని పూజా మందిరాలలో ఆదివాసి ఆచార సంప్రదాయాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి గుడిమెలిగే పండుగను ఘనంగా నిర్వహించ నున్నారు.అనంతరం ఈనెలజనవరి 21 – మండమెలిగే పండుగ,జనవరి 27 – మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పూనుగొండ్ల నుంచి పగిడిద్దరాజు మేడారానికి పయనం ఇదే రోజున సమ్మక్క – సారలమ్మ తాడ్వాయి మండలంలో గల కన్నెపల్లి నుంచి జంపన్న బయలుదేరి మేడారంలోని గద్దెకు చేరుకుంటారు.--జనవరి 28 – కన్నెపల్లి నుంచి సారలమ్మ దేవత, ఏటూరునాగారం మండలంలో గల కొండాయి నుంచి గోవిందరాజులు, మహబూబాబాద్ జిల్లా నుంచి బయలుదేరిన పగిడిద్దరాజులు గద్దెకు చేరుకుంటారు. జనవరి 29 – సమ్మక్క దేవత చిలుకలగుట్ట నుంచి బయలుదేరి గద్దెపైకి చేరుకుంటారు.జనవరి 30 –



భక్తులు ప్రత్యేక పూజలు, మొక్కులు తీర్చుకోవడం. జనవరి 31 – దేవతల వన ప్రవేశం.ఫిబ్రవరి 4 – తిరుగువారం పండుగ, మహా జాతర ఉత్సవాల ముగింపు తదితర ఉత్సవాలను ఆదివాసి సంస్కృత సంప్రదాయాలను ప్రకారం ఆయా దేవతల పూజారులు ఘనంగా నిర్వహించనున్నారు.జిల్లా స్థాయి అధికారులు జాతర విజయవంతానికి కృషి చేయనున్నారు.దీంతో మహా జాతర ముగుస్తుంది.

# మానుకోట కాంగ్రెస్‌కు కంచుకోట

### కేటీఆర్ పగటి కలలు కనటం మానుకో మున్సిపల్ ఎన్నికల్లో వందశాతం గెలుపు మాదే

మహబూబాబాద్ సూర్య ప్రతినిధి జనవరి 13మేజర్ న్యూస్): మానుకోట గడ్డం కాంగ్రెస్ కుంచుకోట అని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచారం శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి అన్నారు.మంగళవారం జిల్లాలో 79 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.పట్టణ అభివృద్ధి పనుల శంకుస్థాపన,శిలాఫలకాల స్థాపన నిమిత్తం రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాంనాయక్, శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, ఇన్చార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో లు పాల్గొన్నారు.మహబూబాబాద్ పట్టణం లో ఇల్లందు రోడ్ లోని 17 వార్డ్ లో రూ,55 లక్షలతో సిసి రోడ్లు. డ్రైనేజ్ కాలువలు పైపు లైన్ నిర్మాణం. 6వార్డు బేతుల్ గ్రామంలో అంతర్గత సిసి రోడ్లు,డ్రైనేజీలు నిర్మాణం, రూ,50 లక్షల వ్యయంతో,బంధం చెరువు సుందరీ కరణ అభివృద్ధి పనులు రూ, 7 కోట్ల, 19వ వార్డు అభివృద్ధి పనుల కోసం 64 లక్షల,33వ వార్డు తహసిల్దార్ కార్యాలయం వద్ద అభివృద్ధి పనులు అంతర్గత సీసీ డ్రైనేజీలు రూ, 40 లక్షల,రూ,23వ వార్డు మూడు కోట్ల జంక్షన్ పరిధిలో అంతర్గత రోడ్లు,సిసి డ్రైన్స్ రూ,59 లక్షలు,11వ వార్డు నందన గార్డెన్ రోడ్డు హస్తినాపురంకాలనీ అభివృద్ధి వరద ముంపు నివారణకు డ్రయిన్స్ నిర్మాణం, పనులు రూ, 12 కోట్ల వ్యయం,17వ వార్డు ఇల్లందు రోడ్డు జ్యోతిరావు పూలే జంక్షన్ ప్రాంతం అభివృద్ధి పనులు సీసీ రోడ్లు డ్రైనేజీలు రూ,50 లక్షల,32,18 వ వార్డులలో బొడ్రాయి సెంటర్ ప్రాంతం అభివృద్ధి పనులకు 1 కోటి రూపాయల వ్యయంతో,13,14వ వార్డులలో మోర్ సూపర్ మార్కెట్ బస్టాండ్ రోడ్డు అభివృద్ధి పనులు 1 కోటి రూపాయలతో శంకుస్థాపనలు, శిలాఫలకాలు వేసి పనులను ప్రారంభించారు.అనంతరం జరిగిన మున్సిపల్ ఎన్నికల సన్నాహా సమావేశంలో వారు మాట్లాడుతూ గత బిఆర్ ఎస్ ప్రభుత్వంలో శిలాఫలకాలకు, శంకుస్థాపనకు పరిమితమైన అభివృద్ధి పనులు



నేడు ప్రజా ప్రభుత్వం శంకుస్థాపనలు చేస్తూ తక్షణమే పనులు ప్రారంభించి అభివృద్ధి చేస్తుందన్నారు.పేదల సంక్షేమ కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతుందని అన్నారు. పేదలకు ఉచిత సన్న బియ్యం 90 శాతం మందికి ఇస్తున్నామని సన్న బియ్యం పథకం చరిత్రలో తిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు.రేషన్ కార్డులు అందరికీ ఇచ్చామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ,కల్యాణ లక్ష్మి, రైతు భరోసా, రైతు బీమా, ఆరోగ్యశ్రీ పథకాలు అమలు చేయడం జరుగుతుందని, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. ఇన్నర్ రింగ్ రోడ్డుకు 180 కోట్లు మంజూరు చేసేందుకు కృషి చేస్తామన్నారు. రాష్ట్రంలో మానుకోట జిల్లాను ఆదర్శంగా తీర్చిదిద్దే బాధ్యత మాదేనన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో జిల్లాలోని ఐదు మున్సిపల్ స్థానాలను వంద శాతం గెలుస్తామన్నారు. అనంతరం వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్,ఎంపి బాలరాం నాయక్, ప్రభుత్వం విప్ జాటోత్ రామచందర్ నాయక్,డిసిసి అధ్యక్షురాలు భూక్యా ఉమా,పట్టణ అధ్యక్షుడు గణపురం అంజయ్య, వివిధ మండలాల నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# గ్రూప్ వన్‌కు ఎంపికైన వలుస శ్రేయంత్‌కు ముఖ్యమంత్రి అభినందనలు





వరంగల్ లీగల్ జనవరి 13: మేజర్ న్యూస్ (సూర్య)ఇటీవల వెలువడిన టీజీపీఎస్సీ గ్రూప్ వన్ ఫలితాలలో మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఎంపికైన వరంగల్ జిల్లా నివాసి వలుస శ్రేయంత్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రముఖులు ఘనంగా సన్మానించారు. సోమవారం హైదరాబాదులోని ప్రజాభవన్లో గ్రూప్ వన్ సర్వీసు క్రింద ఎంపికై నియామకాలు పొందిన వారిని సన్మానించే కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా పంచాయతీరాజ్ మంత్రి సీతక్క, సామాజిక సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ అభినందించారని ,ఈ క్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తన నివాసంలో వలుస శ్రేయంత్తో పాటు ఇతర గ్రూప్-1 అధికారులను ప్రత్యేకంగా సన్మానించి అభినందనలు తెలిపారని శ్రేయంత్ తెలిపారు. నిజాయితీగా విధులు నిర్వహిస్తా ఈ గౌరవం తనకు మరింత బాధ్యతను కల్పించిందని, ప్రజాసేవే లక్ష్యంగా నిజాయితీతో విధులు నిర్వహిస్తానని వలుస శ్రేయంత్ తెలిపారు. తన కుటుంబ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు ఎంతో సహకరించారన్నారు.నియామకం పొందిన యువ అధికారులు ప్రజా సేవలో ముందుకుపోవడానికి వారికి పెద్దల ప్రోత్సాహం మరింత స్ఫూర్తినిస్తుందని శ్రేయంత్ తండ్రి, వరంగల్ జిల్లా న్యాయవాద సంఘం అధ్యక్షులు వలుస సుధీర్



తెలిపారు. తన కుమారుడు శ్రేయంత్ ను ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ఇతర మంత్రులచే అభినందనలు, సన్మానం అందుకోవడం చూసి ఎంతో గర్విస్తున్నానని తెలిపారు.ఈ సందర్భంగా ప్రభుత్వ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. శ్రేయంత్ కు ముఖ్యమంత్రి సన్మానం పట్ల వరంగల్ నగరంలోని ఆయన బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు.

# బస్టాండ్ ఆవరణలో మరుగుదొడ్ల నిర్మాణానికి స్థల పరిశీలన

గణపురం రూరల్, జనవరి 13 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో మరుగుదొడ్ల నిర్మాణానికి ఎంపీడీవో లంకపెల్లి భాస్కర్ గణపురం సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో మంగళవారం స్థల పరిశీలన చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛ భారత్ మిషన్ ఆధ్వర్యంలో రూ.5 లక్షలతో నిర్మించ తలపెట్టిన మరుగుదొడ్లను అనువైన స్థలంలో నిర్మించేలా స్థల పరిశీలన చేశారు. వివిధ గ్రామా





ల నుండి వచ్చే ప్రజలు ప్రయాణికుల కోసం మరుగుదొడ్లు నిర్మించనున్నట్లు ఎంపీడీవో లంకపెల్లి భాస్కర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ మిషన్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ వెంకటేష్ ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్ ఉప సర్పంచ్ ఓరుగంటి కృష్ణ గౌడ్ ఉపాధి హామీ ఇన్చార్జి ఏపీవో రాజుపంచాయతీ కార్యదర్శి ఉమ్మళ్ళ విజేందర్ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు శనిగరపు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గృహజ్యోతి పథకం పత్రాలు లబ్ధిదారులకు అందజేత



మల్హార్, జనవరి 13 మేజర్ న్యూస్ సూర్య :ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆరు గ్యారంటీల్లో భాగంగా గృహజ్యోతి పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు జీరో విద్యుత్ బిల్ 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తోంది.ఈ నేపథ్యంలో మండల కేంద్రమైన తాడిచెర్లలో మంగళవారం విద్యుత్ మండల ఇంఛార్జి ఏఈ శేఖర్,లైన్ మెన్ రవి,జెఎల్ఎం మహేందర్,ఆన్ మ్యాన్ ఇందారపు రాజేష్ లబ్ధిదారులకు అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 52,82,489 కుటుంబాలకు జీరో విద్యుత్ బిల్లుల ద్వారా ప్రభుత్వం రూ.3.593 కోట్లు చెల్లిస్తోంది.తాడిచెర్లలో 1500 మంది లబ్ధిదారులకు పత్రాలు పంపిణీ చేస్తున్నట్లుగా ఏఈ తెలిపారు.

## మృతుల కుటుంబాలకు పగడాల పరామర్శ



గీసుగొండ జనవరి 13 మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలో ఇటీవలే మృతి చెందిన,చాడ ప్రభాకర్ రెడ్డి,వీరగోని సరోజన కుటుంబలను బీజేపీ పరకాల కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డా. పరమార్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ గీసుగొండ మండల అధ్యక్షులు కొంగర రవికుమార్,చాపర్తి అనీల్,ముల్క సత్యం,కత్తి వెంకటేశ్వర్లు, జన్నపురడ్డి మోహన్ రెడ్డి,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపురం మండల రైతులు రైతు రిజిస్ట్రేషన్ తప్పనిసరి

### వ్యవసాయ శాఖ అధికారి నవీన్



వెంకటాపురం నూగూరు జనవరి 13 సూర్యా మేజర్ న్యూస్: రైతులు రైతు రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని వెంకటాపురం మండల వ్యవసాయ శాఖ అధికారి నవీన్ అన్నారు.మంగళవారం వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూమండలంలోని రైతులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన భూధార్ కార్డు యొక్క రిజిస్ట్రేషన్ తప్పక చేసుకోవాలని,ఈ యొక్క రైతు రిజిస్ట్రేషన్ చేసుకొని యోడల పి ఎమ్ కిసాన్ లో వచ్చే 6000 రూపాయల సహాయాన్ని పొందలేరు, కేంద్రం ప్రవేశ పెట్టే ఏ ఇతర పధకాలు కూడా పొందలేరు, అలాగే ఏ ఇతర ప్రభుత్వ వ్యవసాయ పధకాలకు కూడా రైతు రిజిస్ట్రేషన్ తప్పనిసరి కాబట్టి ప్రతి రైతు తప్పని సరిగా దగ్గరలోని మీ సేవ సెంటర్ నందు రిజిస్ట్రేషన్ చేసుకోగలరు అని,పొలం కలిగిన రైతు ఆధార్ కార్డు, పట్టాదారు పాసుపుస్తకం తో పాటు ఆధార్ కార్డు తో లింక్ అయిన ఫోన్ తీసుకుని తప్పనిసరి రావాలి అని కోరారు. అలాగే మీ క్లస్టర్ వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి (ఏఈఓ) ను సంప్రదించి కూడా వెంటనే రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి అని, మండల వ్యవసాయ శాఖ అధికారి నవీన్ తెలియజేయడం జరిగింది.







## అడుగడుగునా ఆదివాసి సంస్కృతి ప్రతిబింబించేలా

# రూపుదిద్దుకున్న మేడారం

**కళలో కనిపిస్తున్న మేడారం తల్లులు**

**భక్తులను ఆకట్టుకుంటున్న కళాఖండాలు**

**దర్శనమే కాదు దృశ్య మహోత్సవం..!**

ములుగు/తాడ్వాయి, జనవరి 13 (మేజర్ న్యూస్ సూర్య): ఆసియా ఖండం లోనే అతిపెద్ద గిరిజన జాతరైన మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర ఈసారి భక్తులకు కేవలం అమ్మవార్ల దర్శనమే కాకుండా, గిరిజన జీవన విధానం, ప్రకృతి ప్రేమ, తెలంగాణ సంప్రదాయాల అద్భుత కళా రూపాలను కూడా అనుభవించే అవకాశాన్ని కల్పిస్తోంది. జంపన్నవాగు నుంచి అమ్మవార్ల గద్దెల వరకు, ప్రధాన రహదారి నుంచి కూడళ్ల వరకు ఏర్పాటు చేసిన కళాఖండాలు మేడారాన్ని ఒక జీవంత సంస్కృతి మహోత్సవంగా మార్చాయి.కేవలం భక్తి ఉత్సవంగానే కాకుండా, ఈ మహాజాతర గిరిజన సంస్కృతి, ప్రకృతి ప్రేమ, తెలంగాణ జీవన విధానాన్ని ప్రతిబింబించే అద్భుత కళా గాథగా రూపుదిద్దుకుంది. జాతరకు వచ్చే ప్రతి భక్తుని చూపు రహదారుల వెంట, అమ్మవార్ల గద్దెల పరిసరాల్లో ఏర్పాటు చేసిన భారీ కళాఖండాల వద్దే ముందుగా ఆగిపోతున్నది.



### జాతర కాదు ఓపెన్ ఎయిర్ మ్యూజియం


జంపన్నవాగు పరిసరాలు, అమ్మవార్ల గద్దెల దారులు, ప్రధాన రహదారి కూడళ్ల వద్ద ఏర్పాటు చేసిన విగ్రహాలు, కళా దృశ్యాలు మేడారాన్ని ఓ ఓపెన్ ఎయిర్ మ్యూజియంలా మార్చాయి. ప్రతి శిల్పం వెనుక ఒక కథ ఉంది. ప్రతి విగ్రహం ఒక సందేశాన్ని చెబుతోంది. తెలంగాణ భూమి, గిరిజన జీవనం, ప్రకృతి ప్రేమ ఈ కళాఖండాల్లో జీవం పొంది దర్శనమిస్తోంది.

### రైతు - భూమి మధ్య ఉన్న బంధం

పంట కోసే రైతుల విగ్రహాలు తెలంగాణ నేలపై ఉన్న ప్రేమను తెలియజేస్తున్నాయి. కష్టపడే చేతులు, వంగిన వెన్ను, చిరునవ్వుతో నిండిన ముఖాలు - ఇవన్నీ రైతు జీవనంలోని గౌరవాన్ని ప్రతిబింబిస్తున్నాయి. వ్యవసాయం తెలంగాణ జీవన రేఖ అని ఈ కళాఖండాలు నిశ్శబ్దంగా చెబుతున్నాయి.

### అడవి, గిరిజన జీవితం, అమ్మవారి ఆశీస్సులు

అడవిలో జీవించే గిరిజన కుటుంబాల శిల్పాలు తల్లుల ఆశీస్సులతో జీవించే వారి సహజ జీవన విధానాన్ని ప్రతిబింబిస్తున్నాయి. అడవి, పశుపక్ష్యాదులు, చెట్లు, ప్రకృతి మధ్య మనిషి జీవనం ఎంత సహజంగా, ఎంత పవిత్రంగా ఉండాలో ఈ దృశ్యాలు తెలియజేస్తున్నాయి.















### మనిషి - ప్రకృతి విడదీయరాని బంధం

అడవి జంతువులు, పక్షులు, చెట్లు, నీరు, నేల మధ్య నిలిచిన మనుషుల విగ్రహాలు ఒకే సందేశాన్ని ఇస్తున్నాయి -మనిషి, ప్రకృతి ఒకటే. రెండింటిని విడదీయలేం. ఇది కేవలం అలంకరణ కాదు. ఇది మేడారం ఆత్మను కళ్లముందు నిలబెట్టే దృశ్యకావ్యం.

### సమ్మక్క-సారలమ్మల త్యాగ గాథ

సమ్మక్క-సారలమ్మల త్యాగం, పోరాట స్ఫూర్తి, గిరిజనుల గర్వం ఈ కళాఖండాల ద్వారా నిశ్శబ్దంగా మాట్లాడుతోంది. ఈ విగ్రహాలు అమ్మవార్ల వీరత్వాన్ని, వారి ఆత్మబలాన్ని భక్తుల హృదయాల్లో నాటుతున్నాయి.





### భక్తుల హృదయాలను దోచుకుంటున్న కళ

దర్శనం అనంతరం భక్తులు ఈ కళాఖండాల వద్ద ఆగిపోతున్నారు. కొందరు ఫోటోలు తీసుకుంటున్నారు. మరికొందరు పిల్లలకు ఈ శిల్పాల కథలు చెబుతున్నారు. ఈ విధంగా మేడారం ఒక తరం నుంచి మరో తరానికి సంస్కృతిని, చరిత్రను, గిరిజన గర్వాన్ని బదిలీ చేసే వేదికగా మారుతోంది.

### రాత్రివేళల్లో వెలిగే మేడారం

రాత్రి వేళల్లో ప్రత్యేక లైటింగ్తో ఈ శిల్పాలు మరింత జీవం పొంది, మేడారాన్ని ఓ దేవాలయంతో పాటు ఒక కళా నగరంలా మార్చుతున్నాయి. వెలుగుల్లో మెరిసిపోతున్న విగ్రహాలు భక్తుల మనసుల్లో మేడారాన్ని మరింత మధుర జ్ఞాపకంగా నిలిపేస్తున్నాయి.


### తెలంగాణకే గర్వకారణం


ఈ కళాఖండాలు తెలంగాణ సంస్కృతికి గర్వకారణం. గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీక. ప్రపంచానికి మేడారం మహిమను, తెలంగాణ ఆత్మను తెలియజేసే దృశ్య సాక్ష్యాలు.


### ఈసారి మేడారం

కేవలం దర్శనం కాదు – ఒక అనుభూతి
కేవలం జాతర కాదు – ఒక సంస్కృతి మహోత్సవం
భక్తి, కళ, ప్రకృతి, గిరిజన జీవనం అన్నీ కలసి పండిన తెలంగాణ గర్వ పర్వం.











# సమ్మక్క-సారలక్క జాతరను కుంభమేళాకు మించి ఘనంగా నిర్వహించాలి



ములుగు, సూర్యప్రతినిధి జనవరి 13 (మేజర్ న్యూస్): ఈనెల 28వ తేదీ నుండి 31వ వరకు జరిగే మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు ఈసారి దాదాపు మూడు కోట్లమంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున ప్రభుత్వంలోని వివిధ శాఖలు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దనసరి సీతక్క అన్నారు. మేడారం జాతరపై మంగళవారం డా. బీ.ఆర్ అంబేడ్కర్ సచివాలయంలో జరిగిన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశంలో రాష్ట్ర గిరిజన, ఎస్సి సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర పంచాయితీరాజ్, మహిళా, శిశు సంక్షేమ శాఖామంత్రి దనసరి అనసూయ (సీతక్క), రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అరవింద్ కుమార్, సవ్యసాచి ఘోష్, అడిషనల్ డీజీలు విజయ్ కుమార్, స్వాతి లక్రా, వివిధ శాఖ కార్యదర్శులు, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత 2024 మేడారం జాతరకు కోటిన్నర మంది హాజరుకాగా, ఈసారి 2026 లో జాతరకు దాదాపు గతంలో ఎన్నడూ లేనివిధంగా 150 కోట్ల నిధులను మంజూరు చేసి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నందున ఈసారి దాదాపు మూడు కోట్ల మంది భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్నామని వివరించారు. సమ్మక్క-సారలక్క జాతరను కుంభమేళాకు మించి అద్భుతంగా నిర్వహించి, రాష్ట్ర ప్రభుత్వానికి జాతీయ స్థాయిలో మంచి పేరు తీసుకురావాలని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులకు పిలుపునిచ్చారు. ఈ మహాజాతరను విజయవంతంగా నిర్వహించడం ప్రతి అధికారికి ఒక బాధ్యతగా తీసుకుని, ఏ చిన్న లోపం కూడా లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆయన సూచించారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ జాతరకు 150 కోట్లకు పైగా నిధులు కేటాయించి అత్యంత ప్రాధాన్యత నిస్తోందని తెలిపారు. ఈ నిధులతో మౌలిక వసతులు, భద్రత, రవాణా, పారిశుద్ధ్యం, వైద్య సేవలు వంటి అన్ని విభాగాల్లో సమగ్ర ఏర్పాట్లు చేయనున్నట్లు చెప్పారు. ఏ ఒక్క భక్తుడికి కూడా ఇబ్బంది కలగకూడదన్నదే ప్రభుత్వ



ప్రధాన లక్ష్యమని స్పష్టం చేసిన మంత్రి, జాతరకు వచ్చే భక్తులు సులభంగా గమ్యానికి చేరుకునేలా అన్ని ప్రధాన రహదారులు, అంతర్గత మార్గాల్లో స్పష్టమైన దిశా సూచిక బోర్డులు, బ్యానర్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులు ఎలాంటి అయోమయానికి గురికాకుండా ట్రాఫిక్ నియంత్రణ పటిష్టంగా ఉండాలని, ప్రత్యేక రూట్ మ్యాప్లతో పాటు అవసరమైన చోట వన్వే వ్యవస్థ అమలు చేయాలని సూచించారు. ఈ జాతరపై క్యాబినెట్ మొత్తం ప్రత్యేక దృష్టి సారించిందని, మంత్రులందరూ సమన్వయంతో పనిచేస్తూ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారని మంత్రి అడ్లూరి తెలిపారు.



ఇలాంటి స్థాయి సమిష్టి పర్యవేక్షణ గతంలో ఎప్పుడూ జరగలేదని ఆయన పేర్కొన్నారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్గఢ్ సహా పలు రాష్ట్రాల నుంచి లక్షలాదిగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున, అందుకు అనుగుణంగా వసతి, పార్కింగ్, రవాణా సౌకర్యాలను విస్తృతంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. పార్కింగ్ విషయంలో వీఐపీలు-సామాన్య భక్తులు అనే తేడా లేకుండా, అందరికీ సమాన సౌకర్యాలు కల్పించాలని స్పష్టం చేశారు. రాష్ట్ర పంచాయితీ రాజ్, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క



మాట్లాడుతూ ఈసారి జాతర ఏర్పాట్లకు 150 కోట్లతో పాటు గద్దెల పునరుద్ధరణ పనులకు 101 కోట్లు మొత్తం 251 కోట్లను రాష్ట్ర ముఖ్యమంత్రి మంజూరు చేశారని వివరించారు. జాతరకు వచ్చే ప్రతీ భక్తులకు సాఫీగా దర్శనం లభించేలా ప్రాధాన్యత నిస్తున్నట్లు అన్నారు. ఇందుకు గాను ప్రతీ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. రాష్ట్ర స్థాయిలో వివిధ శాఖ కార్యదర్శులు, హెచ్.ఓ.డీ లతో ప్రత్యేకంగా వాట్స్-అప్ గ్రూప్ ను ఏర్పాటు చేసి జాతర నిర్వహణపై ప్రత్యేకంగా పర్యవేక్షించాలని సీతక్క సూచించారు. శానిటేషన్, తాగునీరు, రవాణా, భద్రతాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, ప్రధానంగా టాయిలెట్ లను మరింత పెంచాలని కోరారు. జాతర సందర్భంగా గురు, శుక్ర వారాల్లోనే ప్రతి రోజు కనీసం 40 లక్షల మంది భక్తులు ఉంటారని, ఇందుకు అనుగుణం గా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. మేడారం జాతరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2010 నుండి ప్రతీ సంవత్సరం వస్తున్నారని, వచ్చే వందేళ్లకు సరిపడా అభివృద్ధి కార్యక్రమాలకు మొట్టమొదటిసారిగా పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేశారని ఈ సందర్భంగా సీతక్క గుర్తు చేశారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణ రావు మాట్లాడుతూ జాతర నిర్వహణ ఏర్పాట్లపై రాష్ట్ర ముఖ్యమంత్రి నిరంతరం పర్యవేక్షిస్తున్నందున అన్ని శాఖల ఉన్నతాధికారులు జాతర పనులకు సకాలంలో పూర్తయ్యేలా ప్రత్యేక దృష్టి సాధించాలని పేర్కొన్నారు. జాతర సందర్భంగా భక్తులకు చేసిన ఏర్పాట్లు, రవాణా, ఇతర సౌకర్యాలు, భక్తులు పాటించాల్సిన సూచనలపై విస్తృత స్థాయిలో సమాచారాన్ని అందించాలని తెలిపారు. ప్రస్తుతం మేడారంలో జరుగుతున్న జాతర ఏర్పాట్లు, పురోగతి తదితర విషయాలను తెలియచేసే నివేదికను ప్రతీ రోజూ తమకు సమర్పించాలని సంబంధిత శాఖల కార్యదర్శులను కోరారు. ఈ సందర్భంగా, మేడారం జాతరకు వివిధ శాఖలు చేస్తున్న ఏర్పాట్లు, చేపట్టిన పనులు, వాటి పురోగతి పై ములుగు జిల్లా కలెక్టర్ దివాకర పవర్ పాయింట్ ప్రసెంటేషన్ ద్వారా వివరించారు. మేడారం జాతరపై ములుగు జిల్లా యంత్రాంగం రూపొందించిన ప్రత్యేక లోగో, యాప్, వీడియోలను మంత్రులు సీతక్క, లక్ష్మణ్ కుమార్, సి.ఎస్ రామకృష్ణ రావు లు ఆవిష్కరించారు.

# సంబరాల పండగొచ్చే...

మొదటి పేజీ తరువాయి..

ఇంతటా పండుగ శోభ సంత రించుకుంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పట్టణాలు, గ్రామాలు మూడు రోజుల పండుగకు ముస్తాబయ్యాయి .రంగవ ల్లికలకు అవసరమయ్యే రంగులు, ముగ్గులతో చేసే రేగుపళ్లు, పూలు, నవ ధాన్యాలు విక్రయాలతోమార్కెట్లలో సందడినెలకొంది.పట్టణాల్లో ఉన్నవారు స్వస్థలాలకు వచ్చేశారు. కొత్త ఇల్లుళ్లు, బంధు మిత్రులతో ఇళ్ల న్నీ, కళకళలాడుతున్నాయి. పిండి వంటలు చేయడంలో మహిళలు నిమగ్నమయ్యారు. పాఠశాలలకు సెలవులు ఇవ్వడంతో చిన్నారులు గాలి పటాలతో సందడి చేస్తున్నారు. ముంగిళ్లను రంగవల్లులతో తీర్చిదిద్దేందుకు యువతులు, మహిళలు సిద్ధమవుతున్నారు. భోగి మంటలతో పండుగ షురూ కానుంది.

### మార్కెట్లు కిటకిట...

భోగి, సంక్రాంతి, కనుమ రోజుల్లో ఇళ్ల ముంగిట ముత్యాల ముగ్గులను చూడాల్సిందే. అందుకు అవసరమైన రంగులను విక్రయించే దుకాణాలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా భారీగా వెలిశాయి. రెండు, మూడు రోజులుగా కొనుగోలు దారులతో రద్దీగా కనిపిస్తున్నాయి. కిరాణ దుకాణాలు కిక్కిరిసి పోతున్నాయి. మరో వైపు చిన్నారులకు ఆకర్షణీయమైన పతంగులను మార్కెట్ లో అందుబాటులో ఉంచారు.

### పిండి వంటల ఘుమఘుమలు...

సంక్రాంతి పండుగ సందర్భంగా వివిధ రకాల పిండి వంటలతో పల్లెలు ఘుమఘుమలాడు తున్నాయి. సంక్రాంతి అనగానే ముందుగా గుర్తుచ్చేవి అరిసెలు, సకినాలు. బెల్లంతో తయారు చేసే అరిసెలు ఆరోగ్యానికి మంచింది.



కొత్త బియ్యం పిండి, నూనె, బెల్లం , నువ్వులతో అరిసెలు తయారు చేస్తారు. అదే విధంగా బియ్యం పిండి , కొబ్బరి , నువ్వుల పిండితో బూరెలు చేస్తారని తెలిపారు. శీతాకాలంలో ఈ పిండి వంటకాలు ఆరోగ్యానికి ఎంతో విశిష్టమైనవి. పిండి వంటకాల తయారీలో తల్లులు, అమ్మ మ్మ , నానమ్మలు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు.

## జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 13 మేజర్ న్యూస్:జిల్లా ప్రజలకు కలెక్టర్ రాహుల్ శర్మ భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను పురస్కరించుకుని మంగళవారం శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగువారి అతిపెద్ద పండుగ సంక్రాంతి ప్రతి ఇంటిలో సిరిసంపదలు, ఆయురారోగ్యాలు నింపాలని ఆకాంక్షించారు. ప్రకృతిని ప్రేమించే, రైతన్నను గౌరవించే గొప్ప పండుగ సంక్రాంతి అని ఆయన తెలిపారు. కొత్త ఆశలు, కొత్త వెలుగులతో ప్రజలు జీవితాలను ప్రారంభించాలని కోరారు.పంట చేతికి వచ్చిన ఆనందంలో రైతులు జరుపుకునే ఈ పండుగ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మరింత పునరుత్తేజాన్ని అందించాలని ఆకాంక్షిం చారు. పండుగను కుటుంబ సభ్యులు, స్నేహితులతో ఆనందంగా జరుపుకుంటూనే భద్రతా నియమాలు పాటించాలని సూచించారు. కొత్త ఏడాదిలో జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని, ప్రజలం దరూ సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ భోగి, సంక్రాంతి, కనుమ పండుగలు జిల్లా ప్రజలం దరి జీవితాల్లో కొత్త కాంతులు నింపాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత



## వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటించాలి

### గీసుగొండ సీఐ - డి.విశ్వేశ్వర్

### గీసుగొండ పోలీసుల ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ కార్యక్రమంపై అవగాహన

గీసుగొండ జనవరి 13 మేజర్ న్యూస్ (సూర్య): రోడ్డు భద్రత ప్రతీ ఒక్కరి బాధ్యత అని ప్రతీ ఒక్కరు నిబంధనలు పాటించడం ద్వారా ఎలాంటి ప్రమాదాలు జరగవని గీసుగొండ సీఐ డి.విశ్వేశ్వర్ పేర్కొన్నారు.మంగళవారం కోటగండి నుండి ఊకల్ క్రాస్ వరకు పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సీఐ డి. విశ్వేశ్వర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు పోలీస్ శాఖ 'అరైవ్ అలైవ్' కార్యక్రమం చేపడుతుందని రోడ్డు ప్రమాదాలతో ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇటీవల కాలంలో చాలా మంది తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలను ఇస్తూ సంతోష పడుతున్నారని, అనుకో కుండా వారు రోడ్డు ప్రమాదాలకు గురై ఒకానొక సందర్భంలో ప్రాణాలు కోల్పోవడంతో పాటు తీవ్ర గాయాలతో ఆసుపత్రుల పాలవుతు న్నారన్నారు. 18 ఏళ్ల లోపు వారికి వా హనాలు ఇవ్వవద్దన్నారు.వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడంతో అనేక ప్రమాదాలు జరిగి మృతిచెందుతున్న సంఘటనలు ఉన్నాయన్నారు. ద్విచక్రవాహనదా రులు హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదం జరిగితే ప్రాణాలు కాపాడుకోవచ్చన్నారు. మద్యం సేవించి మితి మీరిన వేగంతో నడపడం ప్రమాదకరమన్నారు.

# రైతులకు ఇబ్బంది లేకుండా యూరియా పంపిణీ

### జిల్లా వ్యవసాయ అధికారి జే.బాపు రావు

మల్హార్ రావు, డిసెంబర్ 13 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని కొయ్యూ రు, వల్లెంకుంట గ్రామాలలోని మన గ్రోమోర్ సెంటర్, హాక ఫార్మర్ సర్వీస్ సెంటర్, ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాలను మంగళవారం జిల్లా వ్యవసాయ అధికారి జె. బాపురావు సందర్శించారు. విక్రయ కేంద్రాలలో యూరియా నిలువలను, స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం అన్ని మండలాల వ్యవసాయ ప్రాథమిక కేంద్రాలు, హాక, ఆగ్రోస్ కేంద్రాలలో సరిపడ యూరి యా నిల్వలు అందుబాటులో ఉన్నాయని రైతులు ఆందోళన చెందవద్దని అన్నారు. అదేవిధంగా విక్రయ కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, ఈపాస్ మిషన్ ద్వారా రైతు యొక్క ఆధార్ నెంబర్ నమోదు చేసి మాత్రమే యూరియా విక్రయించాలని దుకాణ నిర్వాహకులకు సూచించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన, ఎరువులను




బ్లాక్ మార్కెట్లకు తరలించి అధిక ధరలకు విక్రయించిన వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ అధికారి హెచ్చరించారు.

# పారిశుధ్య సిబ్బంది,కార్పొరేటర్లు, ఉద్యోగులు,ఆర్పిలకు కూపన్ లను అందిస్తాం

### నగర మేయర్ గుండు సుధారాణి

### ఉచిత మెడికల్ పరీక్షల కూపన్ లను అందజేసిన వరంగల్ మెడికవర్ యాజమాన్యం

వరంగల్ టౌన్, జనవరి 13, మేజర్ న్యూస్ సూర్య: కార్పొరేటర్ లు పారిశుధ్య సిబ్బంది బల్దియా ఉద్యోగులు మెప్మా కు చెందిన రిసోర్స్ పర్సన్స్ లకు వివిధ రకాల ఆరోగ్య పరీక్షలను ఉచితం గా నిర్వహించుకోవడానికి వీలుగా కూపన్ లను అందజేయనున్నట్లు నగర మేయర్ గుండు సుధారాణి తెలిపారు. మంగళ వారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాం బర్ లో నిర్వహించిన కార్యక్రమం లో మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యం మేయర్ కు ఉచిత పరీక్షల కూపన్ లను అందజేశారు.ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ ఇటీవల జీ డబ్ల్యూ ఎం సి,మెడికవర్ ఆసుపత్రి వారి తో కలిసి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి పారిశుధ్య సిబ్బంది ఉద్యోగులకు






ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని,ఐతే రెగ్యులర్ గా సిబ్బందికి కార్పొరేట్ వైద్య పరీక్షలు అందజేయాలని సంకల్పించి మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యం సుమారు 4 వేల మందికి ఉచితం గా వివిధ పరీక్షలు నిర్వహిస్తుందని తెలిపారు. ఇందుకు సంబంధించిన ఉచిత కూపన్ లను ఆసుపత్రి యాజమాన్యం అందించారని వీటిని పారిశుధ్య సిబ్బందికి ఉద్యోగులకు అందజేస్తామని పేర్కొన్నారు. ఈ కూపన్ వెంట తీసుకెళ్లడం ద్వారా 14 రకాల వివిధ పరీక్షలను ఉచితం గా అందుతాయని, పారిశుధ్య సిబ్బంది, ఉద్యోగుల కుటుంబసభ్యుల కైతే రూ. వెయ్యి కే పరీక్షలు నిర్వహిస్తారని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మేయర్ తెలిపారు. కార్యక్రమం లో ఈ ఈ లు రవి కుమార్ ,మహేందర్ సంతోష్ బాబు ,డి ఈ సారంగం ,ఏ ఈ హరి కుమార్ ,సీనియర్ మార్కెటింగ్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో కూరగాయల వ్యాపారి మృతి



హసన్ పర్తి జనవరి 13, మేజర్ న్యూస్ (సూర్య). మండల కేంద్రంలో జాతీయ రహదారిపై మంగళవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో హసన్ పర్తికి చెందిన కూరగాయల వ్యాపారి మృతి చెందాడు. హసన్ పర్తి ఇన్స్పెక్టర్ వట్టే చేరాలు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హసన్పర్తికి చెందిన పెద్దోళ్ల శ్రీనివాస్(34) కూరగాయల వ్యాపారి. ప్రతిరోజు తన టాటా ఏసీ వాహనంలో వరంగల్ మార్కెట్ కు వెళ్లి అక్కడ కూరగాయలు కొనుగోలు చేసి హసన్పర్తిలో తన ఇంటి ముందు కూరగాయలు అమ్ముకునే వాడు. మంగళవారం టిఎస్ 08 యుఎఫ్ 3265 నంబరు గల టాటా ఏసీ వాహనంలో వరంగల్ కు వెళ్లి కూరగాయలు కొనుగోలు చేసి తిరిగి హసన్పర్తికి వస్తున్నాడు. ఈ క్రమంలో హసన్పర్తి జాతీయ రహదారి పై నారాయణ సినిమా థియేటర్కు వెళ్ళు దారి వద్దకు రాగానే హనుమకొండ వైపు వెళ్ళుచున్న ఏపీ 27 టివై 7719 నెంబర్ గల లారీ అతివేగంగా అజాగ్రత్తగా వచ్చి టాటా ఏసీ ని ఢీకొంది. దీంతో శ్రీని వాసు తలకు, శరీర భాగాలకు బలమైన గాయాలవడంతో అక్కడికక్కడే మరణించాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలం కు వచ్చారు. ట్రాఫిక్ ను క్లియర్ చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎంజీఎం కు తరలించారు. మృతుని భార్య పెద్దోళ్ల రమ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## నూతన సర్పంచ్ లకు 19 నుండి 23 వరకు శిక్షణ

### సర్పంచ్ ల శిక్షణా ఏర్పాట్లు పరిశీలించిన డిపిఓ



గీసుగొండ జనవరి 13 మేజర్ న్యూస్ (సూర్య): జిల్లా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ,పంచాయితి రాజ్ చట్టం పై విడతల వారీగా శిక్షణా ఇవ్వనున్నట్లు వరంగల్ జిల్లా పంచాయితి అధికారి కటకం కల్పన తెలిపారు.జాతీయ ఆదర్శ గంగదేవిపల్లి గ్రామములోని ఈటీసీ హసన్ పర్తి అనుసంధాన గ్రామీణ ట్రైనింగ్ సెంటర్ ను బుధవారం పరిశీలించారు. మొదటి విడతలో జిల్లాలోని గీసుకొండ,సంగెం, చెన్నారావుపేట గ్రామాలకు సంబంధించిన 84 మంది సర్పంచులకు ఈ నెల 19 నుండి 23 వరకు 5 రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు డిపిఓ తెలిపారు. ట్రైనింగ్ ఏర్పాట్ల పై జిల్లా శిక్షణ మేనేజర్ కూసం రాజమౌలి తో చర్చించారు.శిక్షణకు సంబంధించి వచ్చే సర్పంచులు సదుపాయాలు కలించాలని పంచాయితి కార్యదర్శి రమ్య కుమారిని డిపివో ఆదేశించారు.ట్రైనింగ్ లో భాగంగా గ్రామానికీ వచ్చిన ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ శృతి హర్షిత, ఎంపిఓ పాక శ్రీనివాస్ లు,జిల్లా ట్రైనింగ్ మేనేజర్ కూసం రాజమౌలి,స్థానిక సర్పంచ్ కూసం స్వరూప, యన్ ఐ అర్ డి నిమ్మల శేఖర్,పంచాయితి కార్యదర్శి రమ్య కుమారి, ప్రశాంత్,క్లస్టర్ ఆపరేటర్ వేల్పుల సురేష్ పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

### ఇసుక అవసరమైన లబ్ధిదారులు

### ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్



భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 13 మేజర్ న్యూస్ సూర్య:జిల్లాలో ఇసుక అక్రమ రవాణ చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తో కలిసి రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, రవాణా, టీజీఎండీసీ తదితర శాఖల అధికారులతో ఇసుక అక్రమ రవాణాపై చేపట్టాల్సిన చర్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి గతంలో మాన్యువల్ కూపన్ల ద్వారా ఉచితంగా ఇసుక అందించామని, ఇకపై ఆ విధానాన్ని పూర్తిగా నిలిపివేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఇకపై జిల్లాలో ఇసుక అవసరమైన లబ్ధిదారులు తప్పనిసరిగా మన ఇసుక వాహనం యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఈ విధానం ద్వారా ఇసుక పంపిణీలో పారదర్శకత పెరుగుతుందని తెలిపారు.త్వరలోనే తహసీల్దార్లు, టీజీఎండీసీ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలపై విశ్లేషణ చేస్తామని అన్నారు. జిల్లాలోని ఇసుక రీచ్లను గుర్తించేందుకు ఇరిగేషన్, టీజీఎండీసీ అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించాలని ఆదేశించారు. ట్రాన్స్పోర్ట్ అధికారులు నిరంతరం తనిఖీలు చేపట్టి ఓవర్లోడింగ్లను గుర్తించి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇసుక అక్రమ రవాణా, అక్రమ నిల్వలు, అక్రమ విక్రయాలపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.జిల్లా ఎస్పీ సంకీర్త్



మాట్లాడుతూ, ఇసుక అక్రమ రవాణా చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలోని వాగుల నుంచి అక్రమంగా ఇసుక తరలించినా, అక్రమ డంపులు ఏర్పాటు చేసినా చర్యలు తప్పవని తెలిపారు నిరంతరం తనిఖీలు చేపడతామని, చెక్పోస్టుల వద్ద తనిఖీలు మరింత ముమ్మరం చేస్తామని తెలిపారు. ఇసుక రీచ్లు, వాగుల నుంచి ఇసుక తరలించే ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షిస్తామని, అక్రమ ఇసుక రవాణా చేస్తే వాహనంతో పాటు సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, రవాణా అధికారి సంధాని, ఆర్డీఓ హరి కృష్ణ, ఇరిగేషన్ శాఖ ఈఈ బసవ ప్రసాద్, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాద రహిత సమాజమే లక్ష్యం కావాలి



### మద్యం సేవించి వాహనాలు నడపొద్దు

### అతివేగం ప్రమాదకరం


### భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

### గొల్ల బుద్ధారం లోఅ్రరివ్ ఎలైవ్

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 13 మేజర్ న్యూస్:ప్రమాద రహిత సమాజమే లక్ష్యం కావాలని మద్యం సేవించి వాహనాలు నడపొద్దని అతివేగం ప్రమాదకరమని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అన్నారు.అ్రరివ్ ఎలైవ్ రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో భాగంగా గొల్లబుద్ధారం గ్రామంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అ్రరివ్ ఎలైవ్ రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో భాగంగా, జనవరి 13 నుండి 24 వరకు జిల్లాలో నిర్వహిస్తున్న ప్రత్యేక అవగాహన కార్యక్రమాలలో భాగంగా భూపాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని గొల్లబుద్ధారం గ్రామంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్,పాల్గొని ప్రజలనుద్దేశించి మాట్లాడి వారికి అవగాహన కల్పించారు.రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా మానవ నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయని, ముఖ్యంగా హెల్మెట్ ధరించకపోవడం, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించడం వంటి కారణాల వల్ల ప్రాణనష్టం జరుగుతోందని తెలిపారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రిపుల్ రైడింగ్ చేయరాదని, అనుమతించిన వేగ పరిమితిని మించకుండా వాహనాలు నడపాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి వాహనదారుడు తనతో పాటు ఇతరుల ప్రాణ భద్రతను కూడా దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భాగంగా, రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా ఆహ్వానించి, ప్రమాదాల కారణంగా వారు ఎదుర్కొంటున్న మానసిక వేదన, ఆర్థిక ఇబ్బందులను వారి అనుభవాల ద్వారానే ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఈ సంఘటనలు ప్రజల్లో రోడ్డు భద్రతపై మరింత చైతన్యం తీసుకువచ్చేలా ఉపయోగపడ్డాయని ఎస్పీ తెలిపారు.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న నిర్లక్ష్యం కూడా కుటుంబాలను జీవితాంతం బాధలోకి నెట్టే ప్రమాదం ఉందని పేర్కొంటూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలన్నదే కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి రవాణాశాఖ అధికారి, మహమ్మద్ సందాని ఫారెస్ట్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్ అధికారులు, పోలీస్ అధికారులు, సిబ్బంది స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు పరకాల అయ్యప్ప దేవాలయంలో

## మకర విలక్కు జ్యోతి దర్శనం



పరకాల, జనవరి 13, మేజర్ న్యూస్ సూర్య: శబరిమల మకర విలక్కు జ్యోతి దర్శనం సందర్భంగా నేడు బుధవారం పరకాల పట్టణంలోని అయ్యప్ప దేవాలయంలో జ్యోతి దర్శనం, పడిపూజ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ వెల్లడించింది. ఈ సందర్భంగా మాలధారణ చేసిన అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని నిర్వాహకులు కోరారు. జ్యోతి దర్శనం అనంతరం పడిపూజ కార్యక్రమం ఘనంగా జరుగుతుందని తెలిపారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అయ్యప్ప స్వామి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ కోరింది.

## భోగి, సం్రకాతి, కనుమ శుభాకాంక్షలు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, జనవరి 13, మేజర్ న్యూస్ సూర్య: ప్రకృతితో ముడిపడి ఉన్న పండుగలన్నిటిలో తెలుగువారికి ముఖ్యమైన సంక్రాంతి పండుగ సందర్భంగా అందరికీ భోగి, సంక్రాతి, కనుమ శుభాకాంక్షలు అని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు భోగితో భోగభాగ్యాలు, సంక్రాంతితో ఆనందాలు, కనుమతో కొత్త సంతోషాలు ప్రతి ఇంటా నిండాలని కలెక్టర్ కోరారు. ముంగిళ్లలో అందమైన రంగవల్లులు, లోగిళ్లలో ఆనందపు వెలుగులు, జంగమ దేవరుల జేగంటలు , హరిదాసుల కీర్తనలు, భోగ భాగ్యాలు , సిరి సంపదలూ వెరసి అందరి జీవితాల్లో ఈ పండుగ తెచ్చే నూతన వైభవం వెల్లి విరియాలని ఆశిస్తూ, అందరికీ భోగి,సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## ఇనగాలకు మేడారం మహా జాతర

## ఆహ్వాన పత్రికను అందజేసిన

## ములుగు డిసిసి అధ్యక్షులు అశోక్



హనుమకొండ, జనవరి 13, మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా మేడారం గ్రామం లో ఈ నెల 28,29,30 రోజులలో జరిగే సమ్మక్క-సారలమ్మ మహాజాతర ఆహ్వాన పత్రికను వరంగల్ కూడా చైర్మన్, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డికి ములుగు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పైడాకుల అశోక్ అందించి, జాతరకు రావలసిందిగా కోరారు.

# కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా: బండి సంజయ్

భీమదేవరపల్లి, జనవరి 13(మేజర్ న్యూస్ సూర్య): కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి ఆలయ అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హామీ ఇచ్చారు. మంగళవారం భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామిని దర్శించుకున్న ఆయనకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుమ్మడికాయ, కోడె మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ దర్శనానంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రకృతితో ముడిపడిన ఈ పండుగను తెలుగు ప్రజలందరూ ఆనందంగా, సంబురంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. విదేశీ సంస్కృతికి అలవాటు పడుతూ మన సంప్రదాయాలను మర్చిపోతున్న ఈ కాలంలో, ముగ్గుల పోటీలు, సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తూ తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలను నిలబెట్టడం ఆనందంగా ఉందన్నారు. కొత్తకొండ వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలకు ప్రతి ఏటా రావడం తన ఆనవాయితీ అని, అందులో భాగంగానే ఈసారి కూడా స్వామివారిని దర్శించుకున్నట్లు





తెలిపారు. కోరిన కోర్కెలు తీర్చే కోరమీసాల స్వామిగా ప్రసిద్ధి చెందిన వీరభద్రుడు అనేక సందర్భాల్లో తన మహిమను నిరూపించుకున్నారని అన్నారు. చెడు ఆలోచనలు కలిగిన వారిలో మార్పు తీసుకొచ్చే శక్తి స్వామివారికి ఉందని పేర్కొన్నారు. జిల్లా, రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు చెప్పారు. ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర, ఇతర పొరుగు రాష్ట్రాల నుంచి భక్తులు వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలకు తరలివస్తారని పేర్కొన్నారు.

# చిత్తడి నేలల గుర్తింపునకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలి



## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, జనవరి 13, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ జిల్లాలో చిత్తడి నేలల గుర్తింపునకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. మంగళవారం కలెక్టరేట్లో జరిగిన చిత్తడి నేలల గుర్తింపు, పరిరక్షణకు వివిధ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన కమిటీ సమావేశం జిల్లా అటవీశాఖ అధికారి అనుజ్ అగర్వాల్ తో కలిసి కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు జిల్లాలో చిత్తడి నేలలు, దాని ప్రాముఖ్యత చిత్తడి నేలల నోటిఫికేషన్ ఆవశ్యకత గురించి వివరించారు. కమిటీ సభ్యులు క్షేత్ర స్థాయిలో పర్యటించి చిత్తడి నేలల డేటాను సమర్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వెట్ ల్యాండ్ పరిమితి స్పష్టంగా తెలిసేలా సర్వే శాఖ సహకారంతో పట్టా భూములు సర్వే నంబర్లు స్పష్టంగా తెలిసేలా పొందుపరచాలని పేర్కొన్నారు. ఇళ్లల్లో స్వభావ మార్పు చేయకుండా నిర్మాణ వ్యర్థాలు శుద్ధి చేయని వ్యర్థాలు వేయకుండా పర్యవేక్షించాలని అన్నారు. డీఎఫ్ఓ అనూజ్ అగర్వాల్ మాట్లాడుతూ చిత్తడి భూముల జియో ట్యాగింగ్ చేస్తున్నామని, ఆయా భూముల్లో నిర్మాణాలు పరిశ్రమల ఏర్పాటుకు అనుమతి ఉండదని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవోలు, తదితరులు పాల్గొన్నారు.





# పెంబర్తి లో ఆర్టీసీ బస్సు ఎక్స్‌ప్రెస్ స్టాప్ కావాలి

## పెంబర్తి సర్పంచ్ రేఖ రాజ్

జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి జనవరి 13 మేజర్ న్యూస్): జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి గారి ఆదేశానుసారం. మరియు పెంబర్తి ప్రజాప్రతినిధుల అన్ని రాజకీయ పార్టీల నాయకుల సహకారంతో జనగామ జిల్లా కలెక్టర్ గారికి, పెంబర్తి ఆర్టీసీ బస్సుల స్టాప్ గురించి కలెక్టర్ గారికి, మెమోరాణ ఇవ్వడం జరిగింది. అతి తొందరలో ఆర్డినరీ మరియు ఎక్స్ప్రెస్ స్టాప్ కల్పించాలని కలెక్టర్ గారిని కోరడం జరిగింది. దీనికి సానుకూలంగా స్పందించిన కలెక్టర్ గారికి పెంబర్తి గ్రామ ప్రజల తరపున నాయకుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటూ చిన్నబోయిన రేఖ రాజ్ (సర్పంచ్ పెంబర్తి) కొండబోయిన రాజు (ఉపసర్పంచ్)మరియు గౌరవ వార్డు సభ్యులు గ్రామపంచాయతీ ,బైరి కావేరి ,పల్లె కవిత ,గొలుసుల బాలమని ,బుర్రి అనిల్ మంద మణికంఠ ,ఆత్మకూరు కిషన్ ,అంబాల లోకేష్ గౌడ్, అంబాల రఘునాథ్ గౌడ్. పాల్గొనడం జరిగింది.

# వరంగల్ నగరాన్ని అభివృద్ధి పథంలో తీర్చిదిద్దడమే కొండా దంపతుల లక్ష్యం

## మంత్రి కొండా సురేఖ



వరంగల్ టౌన్, జనవరి 13, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ నగరాన్ని అభివృద్ధి పథంలో తీర్చిదిద్దడమే కొండా దంపతుల లక్ష్యం అని రాష్ట్ర మంత్రి కొండా సురేఖ తెలిపారు . మంగళవారం హనుమకొండ రాంనగర్ లోని తమ నివాసంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావుతో కలిసి ప్రజల నుంచి వినతులను విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కొండా సురేఖ–మురళీధర్ రావులు ప్రజల సమస్యలను సావధానంగా వింటూ అప్పటికప్పుడే సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ వరంగల్ నగరాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నాయకత్వంలో మరింత అభివృద్ధి పథంలో నడిచే విధంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఎన్ని కష్టాలు ఎదురైనా కాంగ్రెస్ జెండాను మోస్తూ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నటువంటి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని అన్నారు. కొండా దంపతులు ఎల్లవేళలా వరంగల్ తూర్పు ప్రజల అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తారని ఈ సందర్భంగా మంత్రి సురేఖ తెలిపారు. ప్రజల బాధలు తెలుసుకొని పరిష్కరించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం అని మంత్రి సురేఖ తెలిపారు. ప్రజలు ఏ సమస్య ఉన్న పైరవీలు చేయకుండా నిరభ్యంతరంగా తనను సంప్రదించవచ్చని మంతి సురేఖ ప్రజలకు స్పష్టం చేశారు. సులువుగా పరిష్కరించాల్సిన సమస్యల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులను మంత్రి సురేఖ మందలించారు. మరోసారి బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించినట్లు తన దృష్టికి వస్తే కఠిన చర్యలకు వెనకాడనని మంత్రి సురేఖ వారికి స్పష్టం చేశారు. వరంగల్ క్యాంప్ కార్యాలయంలో కానీ, హనుమకొండ రాంనగర్ లో తాను అందుబాటులో లేకుండా తన సిబ్బంది ఎల్లవేళలా ఉంటారని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి తెలిపారు .ఏలాంటి ఆపద సమయంలోనైనా కొండా దంపతులు ఎల్లవేళలా అండగా ఉంటారని, కార్యకర్తలను నాయకులను కొండా దంపతులు కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ,కొండా మురళీధర్ రావు లు తెలిపారు.

# తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



గణపురం రూరల్, జనవరి 13 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ చెల్పూర్ జెన్ కో లో ( టిఈఈ 1104) తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ క్యాలెండర్ డైరీలను మంగళవారం ఆవిష్కరించారు. రీజినల్ అధ్యక్షులు ఊరుగొండ సమ్మయ్య ఆధ్వర్యంలో కేటీపీపీసీఈ చిత్రప్రగడ శ్రీప్రకాష్ చేతులమీదుగా డైరీ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలు సమస్యలను సిఇ దృష్టికి యూనియన్ నాయకులు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన సానుకూలంగా స్పందించారు. యూనియన్ ఆవిర్భవించి 75 వసంతాలు పూర్తిచేసుకుని ప్లాటినం జూబ్లీ 1950 – 2026 అందరి ఆదరాభిమానాలతో నడుస్తుందని ఈ కార్యక్రమంలో రీజినల్ ప్రధాన కార్యదర్శి కనకరాజు , జెన్ కో యూనిట్ ఉపాధ్యక్షులు వంగ కుమారస్వామి, జెన్ కో అడిషనల్ సెక్రెటరీ ముక్తేశ్వ రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ తుల శ్రీనివాస్ రీజినల్ కోశాధికారి అల్లం సంపత్ , రీజినల్ అడిషనల్ సెక్రెటరీ దొడ్డ అనంత రామయ్య , రీజినల్ ఉపాధ్యక్షులు పాతూరి తిరుపతి , కంచు సదానందం మురళీమోహన్ రీజినల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ దావర్ల సురేష్, రీజినల్ అసిస్టెంట్ సెక్రెటరీ కూన్ సింగ్ , రవీంద్రాచారి అరుణ్ కుమార్ రెడ్డి గారు, జి అనిత, కె సరస్వతి , నిహారిక , నవిత శోభారాణి గ ముమీన వసంత చంద్రమౌళి నరేందర్ సమ్మయ్య రవీందర్ రాజేశ్వర్ రావు, వెల్దండి శ్రీహరిఅంకం సురేష్ ,కోటేశ్వర రావుఎల్లస్వామి ,రమేష్ ,గురవయ్య రాజ్ కుమార్ , తదితరులు పాల్గొన్నారు.




# మృతుల కుటుంబాలకు అండగా బాలకిషోర్ రెడ్డి

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

గీసుగొండ జనవరి 13 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని బొడ్డు చింతలపల్లి గ్రామానికి చెందిన కునమల్ల నరేష్,కునమల్ల మల్లయ్య,కేదాసి ప్రశాంత్ తో పాటు గీసుగొండ గ్రామానికి చెందిన వీరగోని సరోజన ఇటీవల మరణించారు.అలాగే బొడ్డు చింతలపల్లి గ్రామానికి చెందిన కేదాసి అమృత అనారోగ్యంతో బాధపడుతున్న పరిస్థితి తెలుసుకున్న ప్రజా సేవకులు అల్లం బాల కిషోర్ రెడ్డి రూ.5వేలు చొప్పున ఐదుగురికి రూ.25 వేలు పంపగా గీసుగొండ సర్పంచ్ వీరగోని రాజకుమార్,నాయకులు అల్లం మర్రెడ్డి బాధిత





కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందచేశారు. భవిష్యత్తులో ఈ కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో గీసుగొండ గ్రామ మాజీ సర్పంచులు దౌడుబాబు,కోల కుమార స్వామి,ఉపసర్పంచ్ కోట ప్రమోద్,మాజీ ఉపసర్పంచ్ పొగాకు బిక్షపతి,రడం శ్రీధర్, ధోనికెల రాములు,వీరగోని నగేష్,ఎండి. షరీఫ్,దౌడు రాజేష్,నాయకులు కేదాసి మాణిక్యం,మండ గోపాల్,జన్నారపు రామ్ రెడ్డిజన్నారపు రాజేష్,జన్నారపు రమేష్,కనుకుంట్ల సాంబయ్య,కేదాసి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాలను సందర్శించిన ఎంపీడీవో

మహా ముత్తారం జనవరి 13 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం అభివృద్ధి అధికారి బి. నిశాంత్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా సింగంపల్లి , కనుకునూరు గ్రామాలను సందర్శించి ఇందిరమ్మ ఇల్లు, ఉపాధి హామీ పనుల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకొని గ్రామాల్లో కూలీల సంఖ్య పెంచాలని ఆదేశించారు .ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇల్లు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని లబ్ధిదారులను, పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. సింగంపల్లి గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణం పురోగతిపై సమీక్షించారు.



# మహా ముత్తారం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా కొండ గొర్ల బాపు



మహాముత్తారం జనవరి 13 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మంగళవారం ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మహా ముత్తారం మండలం సర్పంచుల ఫోరం మండల అధ్యక్షునిగా కొండ గొర్లబాపు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటి మంత్రి శ్రీధర్ బాబుకు టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శీను బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన. కొండ గొర్ల బాపు.

# క్రీడాకారులకు టీ షరట్స్ లా పంపిణీ



మహా ముత్తారం జనవరి 13 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహా ముత్తారం మండలం, స్థంభం పల్లి పి పి గ్రామంలో జరుగుతున్న కీర్తిశేషులు పసుల నాగయ్య గారి స్మారకంగా జిల్లా స్థాయి కబడ్డీ ప్రీమియర్ లీగ్ లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మాత్యులు శ్రీధర్ బాబు మరియు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శీను బాబు ఆదేశాల మేరకు. నర్సింగాపూర్ గ్రామ సర్పంచ్ ఎన్నం సునీత నరేష్ గారు కబడ్డీ జట్టుకి టీషరట్స్ ని స్పాన్సర్ చేయడం జరిగింది వీటిని, ఎక్స్ జడ్పీటీసీ లింగమళ్ళ శారద దుర్గయ్య, మేడిపల్లి సమ్మయ్య, మహా ముత్తారం మండల ప్రధాన కార్యదర్శి మేకల మల్లయ్య మరియు మండల యువజన కాంగ్రెస్ నాయకులు మారపాక రాజేంద్రప్రసాద్ పంపిణీ చేయడం జరిగింది...

# సామాజిక న్యాయ వేదిక జిల్లా అధ్యక్షులు గాఆకునూరి సతీష్ చారి



గణపురం రూరల్ జనవరి 13 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండలం వెంకటేశ్వర్ల పల్లి గ్రామానికి చెందిన ఆకునూరి సతీష్ చారిని సామాజిక న్యాయ వేదిక భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు గా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు ఏష బోయిన సాంబయ్య యాదవ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు సతీష్ చారి విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ సంఘం లో చురుకుగా పని చేయడంతో విశ్వ బ్రాహ్మణ న్యాయవేదిక రాష్ట్ర అధ్యక్షులు శృంగారపు భాస్కరా చారి,కలకోట శ్రీధరాచారి ఆలోచనమేరకుఆకునూరి సతీష్ చారిని సామాజిక న్యాయం లో భాగం గా జిల్లా అధ్యక్షులు గా నియమించారు.

## మార్కెట్ యార్డుకు వరుసగా ఐదు రోజులు సెలవులు



స్టేషన్ ఘనపూర్, జనవరి 13,మేజర్ న్యూస్ (సూర్య):సంక్రాంతి పండుగ సందర్భంగా వ్యాపారస్తుల కోరికమేరకు స్టేషన్ ఘనపూర్ మార్కెట్ యార్డుకు ఈ నెల 14 నుంచి18 వరకువరుస సెలవులు ఉంటాయని మార్కెట్ చైర్పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, మార్కెట్ సెక్రెటరీ జన్ను భాస్కర్ మంగళవారం తెలిపారు.14 న బుధవారం భోగి పండుగ సెలవు,15 న గురువారం సంక్రాంతి పండుగ సెలవు,16 న శుక్రవారం కనుమ పండుగ సెలవు,17 న శనివారం వ్యాపారస్తుల కోరిక మేరకు సెలవు,18న ఆదివారం సాధారణ సెలవు ఉంటుందని చైర్పర్సన్ తెలిపారు. కావున రైతులు పై తేదీలలో తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్ కు తీసుకురావద్దని తెలిపారు.19 సోమవారం రోజున మార్కెట్ పున:ప్రారంభమగునని రైతులు ఈ విషయాన్ని గమనించాలని ఆమె తెలియజేశారు.

# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం



వెంకటాపురం నూగూరు జనవరి 13 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా, వెంకటాపురంలో పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతున్న ఏ ఆర్ ఆర్ ఐ వి ఈ ఏ ఎల్ ఐ వి ఈ – 2026 రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని వెంకటాపురం పోలీస్ వారు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగావెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ముత్యం రమేష్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, ప్రాణ నష్టాన్ని నివారించడం ప్రతి పౌరుడిలో బాధ్యతాయుతమైన డ్రైవింగ్ ప్రవర్తనను పెంపొందించడమేనని తెలిపారు. రోడ్డు ప్రమాదాల కారణంగా అనేక కుటుంబాలు తమ కుటుంబ సభ్యులను, బంధువులను కోల్పోతున్న దురదృష్టకర పరిస్థితుల నేపథ్యంలో, ప్రతి ప్రయాణం సురక్షితంగా – ప్రతి వ్యక్తి సజీవంగా గమ్యానికి చేరుకోవాలి అనే ముఖ్య లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహించబడుతోందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రోడ్లపై ప్రయాణించే వాహనదారులు ప్రయాణికులకు కింది ముఖ్య సూచనలు తెలియజేశారు. ద్విచక్ర వాహనదారులు మరియు వెనుక కూర్చునే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. కారులో ముందు మరియు వెనుక సీట్లలో ప్రయాణించే వారు సీట్బెల్ట్ తప్పనిసరిగా ధరించాలి. వాహనం నడుపుతున్న సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించరాదు.

**ఏఆర్ఆర్ ఐవి ఈ ఏ ఎల్ ఐ వి ఈ-2026 పై వెంకటాపురం పోలీసుల అవగాహన కార్యక్రమం**

**వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ముత్యం రమేష్**



మద్యం సేవించి వాహనం నడపరాదు. సిగ్నల్ జంపింగ్, తప్పుదారి ప్రయాణం మరియు అధిక వేగంతో వాహనాలు నడపరాదు. పాదచారుల భద్రతను గౌరవిస్తూ జీబ్రా క్రాసింగ్ను తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ప్రజలందరూ రోడ్డు భద్రతా నియమాలను స్వచ్ఛందంగా పాటించి, తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఒక చిన్న నిర్లక్ష్యం ఒక కుటుంబాన్ని జీవితాంతం బాధలో ముంచుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.అత్యవసర పరిస్థితుల్లో వెంటనే 112 నంబర్కు కాల్ చేసి సహాయం పొందవచ్చని తెలిపారు. అలాగే, ప్రమాదం జరిగిన తరువాత తొలి గోల్డెన్ అవర్ సమయంలో సరైన వైద్య సహాయం అందితే అనేక ప్రాణాలు రక్షించబడతాయని ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ప్రతి పౌరుడు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించినప్పుడే ప్రమాద రహిత సమాజం సాధ్యమవుతుందని తెలిపారు. హెల్మెట్ – సీట్బెల్ట్ – సురక్షిత ప్రయాణం = సజీవంగా గమ్యం అనే



నినాదంతో ఏ ఆర్ ఆర్ ఐ వి ఈ ఏ ఎల్ ఐ వి ఈ– 2026 కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో పోలీస్ శాఖతో కలిసి ప్రతి ఒక్కరూ సహకరించాలని ప్రజలను కోరారు. ఇట్టి కార్యక్రమంలో పోలీస్ వారితో పాటు వెంకటాపురం సర్పంచ్ తాటి సరస్వతి, ఉప సర్పంచ్ షేక్ షర్ఫుద్దీన్ ,(సన్నీ



నూగూరు సర్పంచ్ ఇండ్ల శ్రీను, మీడియా మిత్రులు, రాజకీయ నాయకులు, ఆటో డ్రైవర్ యూనియన్ ద్విచక్ర వాహనదారులు పాల్గొనడం జరిగింది.

# కబడ్డీ పోటీలు నిర్వహించిన సర్పంచ్ సోమయ్య యాదవ్



స్టేషన్ ఘనపూర్, జనవరి13,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం కోమటిగూడెం గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సర్పంచ్ పనికర సోమయ్య యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీలు మంగళవారం ముగిసాయి. ఈ పోటీలలో 6 టీములు పాల్గొన్నాయి.అందులో ముదిరాజ్ వారియర్స్ జట్టుకు మొదటి బహుమతి 8000 లు నగదుతో పాటు షీల్ కైవసం చేసుకున్నారు. విలేజ్ వారియర్స్రెండవ బహుమతి 4000 వేలు నగదుతో పాటు షీల్డు గెలుచుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ సోమయ్య యాదవ్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాల నుంచి గ్రామంలో క్రీడలు నిర్వహించలేదని పేర్కొన్నారు. యువతలో ఐక్యత భావం పెంచాలనే ఉద్దేశ్యంతో ఈ పోటీలు నిర్వహించడం జరుగిందన్నారు.క్రీడలలో గెలుపు ఓటములు సహజమని క్రీడల వల్ల క్రీడకారులలో స్నేహాభావం పెరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బోయిని రవి,పంచాయతి కార్యదర్శి లకావత్ సంతోష్ నాయక్,వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ములుగు మున్సిపాలిటీలో పోలింగ్ కేంద్రాల జాబితా విడుదల

ములుగు, జనవరి 13, మేజర్ న్యూస్ సూర్య : ములుగు మున్సిపాలిటీ పరిధిలో రానున్న మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా వార్డు వారీగా పోలింగ్ కేంద్రాల జాబితాను ఎన్నికల అధికారులు విడుదల చేశారు. మొత్తం 20 వార్డులకు అనుగుణంగా 20 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఈ జాబితాలో పేర్కొన్నారు. ములుగు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ములుగు జెడ్పీ ఉన్నత పాఠశాల బాలురు–బాలికల విభాగాలు, గరల్స్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ములుగు ప్రాథమిక జూనియర్ కళాశాల, ములుగు జెడ్పీ ఉన్నత పాఠశాల పదవ తరగతి గదులు, బండారుపల్లి మండల పరిషత్ పాఠశాలలు, బండారుపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి సుమారు ఆరు వందల నుంచి ఏడు వందల మంది ఓటర్ల వరకు కేటాయించగా, ఓటర్లు తమ పోలింగ్ కేంద్రాన్ని చేరుకునే దూరం సగం కిలోమీటరు నుంచి మూడొంతుల కిలోమీటరు లోపే ఉండేలా విభజన చేశారు. ప్రస్తుతం విడుదల చేసిన జాబితా ముసాయిదా మాత్రమే కావడంతో, పోలింగ్ కేంద్రాల స్థానం లేదా విభజనపై ప్రజలు మరియు రాజకీయ పార్టీలు అభ్యంతరాలు లేదా సూచనలు తెలియజేయవచ్చని అధికారులు తెలిపారు. వాటిని పరిశీలించిన అనంతరం



తుది పోలింగ్ కేంద్రాల జాబితాను త్వరలో ప్రకటించనున్నట్లు వెల్లడించారు.

**నేటినుండి నగరంపల్లి లో**

## క్రికెట్ క్రీడలు ప్రారంభం

**50 మంది క్రీడాకారులకు టీ షర్ట్ ల పంపిణీ**

**సర్పంచ్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపిన క్రీడాకారులు**



గణపురం రూరల్, జనవరి 13 మేజర్ న్యూస్ సూర్య: సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని నేడు బుధవారం నుండి నగరంపల్లి గ్రామంలో క్రికెట్ క్రీడలు ప్రారంభంకానున్నాయి.ఈ సందర్భంగా క్రికెట్ క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులకు 50 టీ షర్టులను భూక్య తావుర్య నాయక్ , మంగ గోపాల్, బోయినసురేష్ లు మంగళవారం అందజేశారు. క్రికెట్ క్రీడల నిర్వహణ సందర్భంగా క్రీడాకారులకు అనువుగా గ్రౌండ్ ను సిద్ధం చేసిన నగరంపల్లి సర్పంచ్ కొడారి హైమావతి ధనుంజయ దంపతులకు నగరంపల్లి గ్రామ యువకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పేకాట స్థావరం పై పోలీసుల దాడి

మహాదేవపూర్ జనవరి 13 మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ మండల కేంద్రంలోని గడి హనుమాన్ ప్రాంతంలో కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నారనే విశ్వనియా సమాచారంతో మహాదేవపూర్ ఎస్ఐ కే. పవన్ కుమార్ తన సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా పేకాట ఆడుతున్న వ్యక్తులు కనిపించడంతో పోలీసుల రాకను చూసి పేకాట ఆడుతున్న వ్యక్తులు పారిపోతుండగా పోలీసులు వెంబడించి ఏడుగురు వ్యక్తులను చాకచక్యంగా పట్టుకున్నారు. వారి వద్ద నుండి 8370 రూపాయలు నగదు తో పాటు పేకాట ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై పవన్ కుమార్ తెలిపారు. పేకాట ఆడుతున్న ఏడుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

## జనగామ జిల్లా ఉద్యమం జరుగుతున్నప్పుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎక్కడ ఉన్నారు?

# ఉద్యమంలో పాల్గొన్న ఒక్క ఫోటో అయినా ఉందా?

### జనగామ అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యం

### అవకాశవాద రాజకీయాలతో కాదు

### డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లకావత్

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి జనవరి 13 మేజర్ (న్యూస్) : జనగామ: పల్లా రాజేశ్వర్ రెడ్డి జనగామ జిల్లా పునర్విభజన గురించి చేసిన అర్థరహిత వ్యాఖ్యల పై ఈ రోజు ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి ధన్వంతి లకావత్ మాట్లాడుతూ, జనగామ జిల్లా మారుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎక్కడా, ఎప్పుడూ మాట్లాడలేదని స్పష్టం చేశారు. అయినప్పటికీ అబద్ధపు మాటలను ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం భయంతో చేసిన తప్పుడు రాజకీయానికి నిదర్శనమని తీవ్రంగా విమర్శించారు. వాస్తవాలు లేనప్పుడు అబద్ధాలే ఆయుధంగా మారతాయని, అలాంటి రాజకీయాలను జనగామ ప్రజలు పూర్తిగా తిరస్కరించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు.ఉద్యమాలపై మాట్లాడే నైతిక హక్కు ఉద్యమంలో పాల్గొన్నవారికే ఉంటుంది ఉద్యమానికి దూరంగా ఉన్నవారికి కాదు.కాంగ్రెస్ పార్టీ నాయకులు రోడ్డెక్కి పోరాటం చేసిన రోజుల్లో, పల్లా రాజేశ్వర్ రెడ్డి అధికార గదుల్లో సౌకర్యంగా కూర్చున్నారు.జిల్లా ఏర్పాటుకు పోరాడిన కాంగ్రెస్ నాయకుల రక్తం, చెమటతోనే జనగామ జిల్లా సాధ్యమైంది.కేసీఆర్కు అత్యంత సన్నిహితంగా ఉన్న రోజుల్లో కూడా జనగామ జిల్లా గురించి ఒక్క మాట కూడా మాట్లాడని వ్యక్తి ఈరోజు జనగామ జిల్లా పైన కపట ప్రేమ నటిస్తున్నారు.ఎంఎల్సీగా ఉన్నంతకాలం పల్లా రాజేశ్వర్ రెడ్డి జనగామ జిల్లాకు ఒక్క రూపాయి నిధి కూడా తీసుకురాలేదు.కడియం శ్రీహరి ప్రతి గ్రామానికి, అన్ని రంగాలకు నిధులు మంజూరి చేయించారు.జనగామ,స్టేషన్ ఘనపూర్ ప్రజలకు ఎవరు ఉద్యమకారులు, ఎవరు అవకాశవాదులు అనేది బాగా తెలుసు.కాంగ్రెస్ పార్టీ హయాంలోనే సంక్షేమం, అభివృద్ధి ప్రజల గడప వరకు చేరింది.రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు మాటలకు కాదు, పనిచేసిన వారికి తీర్పు ఇస్తారు.జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ హయాంలోనే జిల్లా అభివృద్ధి మరింత






వేగంగా జరుగుతుందని స్పష్టంగా తెలిపారు. రానున్న జనగామ, స్టేషన్ ఘనపూర్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను కైవసం చేసుకుని ఘనవిజయం సాధించబోతుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్ మాట్లాడుతూ : జనగామ జిల్లా ఉద్యమాన్ని మొదలుపెట్టింది కాంగ్రెస్ పార్టీ నాయకులేనని, జిల్లాకు గుర్తింపు తీసుకువచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని పేర్కొన్నారు.జనగామ జిల్లా ఉద్యమ సమయంలో ఉద్యమ నాయకులంతా కలిసి పల్లా రాజేశ్వర్ రెడ్డి దగ్గరికి వెళ్తే ఏవిధంగా ప్రవర్తించారు అనేది ఆయన మర్చిపోయిన కూడా ఉద్యమ నాయకులెవరూ మర్చిపోలేదు. కాంగ్రెస్ పార్టీ హయం లో జనగామ జిల్లా మరింత బలపడుతుంది అని ధీమా వ్యక్తం చేశారు.జనగామ జిల్లా గురించి కాంగ్రెస్ నాయకులే ఎక్కువ పోరాటం చేశారని గుర్తు చేశారు.పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జనగామ జిల్లా ఉద్యమంలో పల్లా రాజేశ్వర్ రెడ్డి ఒక్కరోజు కూడా పాల్గొనలేదని, తన వ్యక్తిగత ప్రచారానికి జనగామ జిల్లా పేరును ఉపయోగించుకునే అర్హత లేదని అన్నారు. తాను జనగామ నియోజకవర్గానికి పల్లా రాజేశ్వర్ రెడ్డి అభివృద్ధి కోసం పని చేయడం లేదని, కేసీఆర్ మెప్పు కోసమే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తూ మీడియా లో ఉండాలని తాపత్రయమే తప్ప ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశ్యం లేదని అన్నారు.గ్రంథాలయ చైర్మెన్ మారుజోడు రాంబాబు , డీసీసీ ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి జనగామ జిల్లా ఐక్యంగా ఉండాలని, అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్ద ఎన్నో అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేయించారని తెలిపారు.అయితే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాత్రం ఎంఎల్సీగా ఒక్కరోజు కూడా జిల్లాకు ఉపయోగపడే విధంగా పనిచేయలేదని,కేసీఆర్కు అత్యంత సన్నిహితంగా ఉన్న రోజుల్లో కూడా జనగామ జిల్లా ఏర్పాటు కోసం ఒక్కసారి కూడా ప్రస్తావించలేదని తీవ్రంగా విమర్శించారు.ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు లోక్కుంట్ల ప్రవీణ్ మాట్లాడుతూ పల్లా రాజేశ్వర్ రెడ్డి కి జనగామ కు సంబంధం లేదని, రేపటి మున్సిపల్ ఎన్నికల కోసం ప్రజలను మభ్య పెట్టాలని ఇలాంటి డ్రామాలు చేస్తున్నారని అన్నారు.జనగామ ప్రజలు చాకలి ఐలమ్మ, షేక్ బంధగి, దొడ్డి కొమురయ్య, సర్వాయి పాపన్న వారసత్వంలో ముందుకు సాగుతున్న నాయకులం, వారి స్ఫూర్తి తో మేము పోరాటం చేసి జనగామ జిల్లాలో సాధించుకున్నాం.కడియం శ్రీహరి జనగామ జిల్లా ఏర్పాటులో కీలక భూమిక పోషించారు. కడియం శ్రీహరి పైన మరోసారి మాట్లాడితే పల్లా రాజేశ్వర్ రెడ్డి నీ జనగామ నుండి తరిమి కొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మెన్ ఎర్రమల్ల సుధాకర్ మాజీ మున్సిపల్ చైర్మన్ వేమళ్ల సత్యనారాయణ రెడ్డి, డాక్టర్ రాజమౌళి, ఆర్టీఏ మెంబర్ అభి గౌడ్,మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికే ఇందిరా, వైస్ ప్రెసిడెంట్ మున్నీ బేగం, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు జాఫర్ షరీఫ్,కిసాన్ కాంగ్రెస్ జనగామ జిల్లా అధ్యక్షులు పిన్నింటి నారాయణ రెడ్డి,వంగాల మల్లారెడ్డి , ఆలేటి సిద్ది రాములు,కొత్త కరుణాకర్ రెడ్డి, ఉడత రవి, జిల్లెల్ల సిద్దారెడ్డి,తాజా మాజీ కౌన్సిలర్ గాదేపాక రామ చందర్, జక్కుల వేణు, బోట్ల శ్రీనివాస్, బీసీ సెల్ టౌన్ అధ్యక్షుడు పిట్టల సతీష్,చింతకింది మల్లేష్,ఏఎంసీ డైరెక్టర్ బోట్ల నర్సింగరావు, జనగామ పట్టణ ఓబీసీ సెల్ అధ్యక్షులు పిట్టల సతీష్, మైనార్టీ సెల్ జనగామ పట్టణ అధ్యక్షులు ఎండి ఇస్మాయిల్,చింతకింది మల్లేష్,కోటా నాయక్, బడికె కిష్టస్వామి, అండాలు, కమాలుద్దిన్,సంజీవ రెడ్డి, నోముల రాజు,కరే రాజశేఖర్, బండారు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్ లో

# ద్వితీయ స్థానంలో నిలిచిన ఆదర్శ

కాటారం , జనవరి 13, మేజర్ సూర్య న్యూస్: కామారెడ్డిలో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో రాష్ట్ర స్థాయి సైన్స్ సెమినార్ విభాగంలో మండలకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్ విద్యార్థిని సృజన ద్వితీయ స్థానంలో నిలిచింది. ప్లాస్టిక్ కాలుష్యాన్ని నియంత్రించడంపై అద్భుతమైన ప్రదర్శన ఇచ్చి రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచింది. ఎన్నో వ్యాధులకు కారణమవుతున్న ప్లాస్టిక్ కాలుష్యాన్ని నిర్మూలించేందుకు వినూత్నమైన ఆలోచనలను వివరించింది. సృజనకు కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, డిఎస్ఓ స్వామిలు బహుమతులు అందజేశారు. రాష్ట్రస్థాయిలో ద్వితీయ విజేతగా నిలిచిన సృజనను, గైడ్ టీచర్లు అక్బర్, జ్యోతి, బిఎరావులను ఆదర్శ హై స్కూల్ చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషిత లు అభినందించారు.



## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఆదర్శ విద్యార్థుల ఎంపిక

కాటారం, జనవరి 13, మేజర్ సూర్య న్యూస్: భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఇటీవల జరిగిన అథ్లెటిక్స్ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి మండల కేంద్రం లోని ఆదర్శ హై స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. 60 మీటర్ల రన్నింగ్ లో అండర్ 8 ఇయర్స్ విభాగంలో హర్షిత్ విజేతగా నిలువగా, అండర్ 10 ఇయర్స్ విభాగంలో రిషి ద్వితీయ స్థానంలో, అండర్ 12 ఇయర్స్ విభాగంలో రఘు ద్వితీయ స్థానం, అండర్ 14 ఇయర్స్ విభాగంలో అభి కుమార్ విజేతగా నిలిచారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు , మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ పూతల సమ్మయ్యలు బహుమతులు అందజేశారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులను, కోచ్ కార్తీక్, వెంకటేష్ లను ఆదర్శ విద్యా సంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషిత లు అభినందించారు.



# గ్రామీణ క్రీడలను ప్రభుత్వం ప్రోత్సహించాలి



## కబడ్డీ ఆడిన మాజీ ఎమ్మెల్యే గండ్ర, రాకేష్ రెడ్డి

చిట్యాల, జనవరి 13 మేజర్ న్యూస్: గ్రామీణ క్రీడలను ప్రభుత్వం ప్రోత్సాహం అందించాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని గోపాలపురం గ్రామంలో గ్రామ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీలు నిర్వహించగా మంగళవారం బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీడా కారులతో మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి లు కబడ్డీ ఆడి ఉత్సాహం నింపారు.





ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల ద్వారా యువతలో క్రమశిక్షణ, ఐక్యత, ఆరోగ్యకర జీవనశైలి పెంపొందుతాయని పేర్కొన్నారు. గ్రామీణ స్థాయిలో క్రీడలకు ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. కబడ్డీ పోటీలో గెలుపొందిన ఓడితల టీమ్ మొదటి బహుమతి రూ.1001 6/-, రెండవ బహుమతి జడలపేట గ్రామ టీమ్ రూ. 5016 లతో పాటు షీల్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు, స్థానిక యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## గృహ జ్యోతి లబ్ధిదారులకు పత్రాలు అందజేత

కాటారం, జనవరి 13,మేజర్ సూర్య న్యూస్: గృహజ్యోతి లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతి పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ పత్రాలను అందజేస్తున్నారు. ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం కొత్తపల్లి గ్రామంలో గృహ జ్యోతి పత్రాలను ట్రాన్స్కో డి ఈ నాగరాజు, సర్పంచ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ ఉపేందర్, లైన్ మెన్ గుండ శ్రీనివాస్, జూనియర్ లైన్మెన్ శ్రీనివాసులు, పంచాయతి కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

## అన్నారం మాజీ సర్పంచ్ కుటుంబానికి పరామర్శ



పర్వతగిరి (జనవరి 13 )సూర్యా న్యూస్: పర్వతగిరి మండలం అన్నారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చిరుపాక ప్రభాకర్, తల్లి గారైన యాకమ్మ గదశదిన కర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించి నారు.

# నిరుపేదలకు న్యాయం చేస్తుం టే బిఆర్ఎస్ అసత్య ఆరోపణలు

## చిల్లర రాజకీయాలు మాను కొని క్షమాపణలు చెప్పాలి

## కాంగ్రెస్ నేతల డిమాండ్

చిట్యాల, జనవరి 13 మేజర్ న్యూస్: గతంలో అధికారంలో ఉండి అన్ని దోసుకున్న బీ ఆర్ ఎస్ నేతలు నేడు ప్రజలకు న్యాయం చేస్తుంటే ఓర్వలేని బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ నేతలపై అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మొకిరాల మధు వంశీకృష్ణ సీనియర్ నాయకులు పుల్లూరి సతీష్ లు అన్నారు. మంగళవారం మండలంలోని నవాబ్ పేటలోని గుట్టల ను కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించి స్థానిక విలేకరుల తో మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా నిరంతరం పని చేస్తున్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు ను, ప్రతిపక్ష, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, యూ ట్యూబ్ ఛానల్ యజమాన్యం, కుమ్మక్కై చేస్తున్న అసత్య, చిల్లర మాటలు మానుకోవాలన్నారు. గత పాలకులు, పది సంవత్సరాలు అందినకాడికి దోచుకున్నారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఇసుక, మొరం, దందా కొనసాగిందన్నారు. నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు నేతృత్వంలోని ప్రజా పాలన ప్రభుత్వంలో నిరుపేదలకు ప్రజా పాలన ప్రభుత్వంలో ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులకు నవాబుపేట శివారు గుట్టలో మొరం తరలిస్తే తప్పేంటి అని ప్రశ్నించారు. ఆంధ్ర ప్రాంతానికి చెందిన బడా వ్యాపారులు, ఈ ప్రాంత ప్రభుత్వ



భూములను గత కొన్ని సంవత్సరాల క్రితం పట్టా భూములుగా మార్చుకొని గుట్టలను సైతం వదలకుండా వందల ఎకరాలు కొనుగోలు చేశారన్నారు. అలాంటి భూములపై విచారణ జరిపి, భూమి లేని నిరుపేదలకు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మండలంలో ఎమ్మెల్యేకు ఒక్క ఎకరం భూమి కూడా లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు, కట్కూరి నరేందర్, చిలకల రాయకొమురు, గంగాధరి రవీందర్, దబ్బేట అనిల్, అల్లకొండ కుమార్, బుర్ర శ్రీనివాస్, గుర్రపు తిరుపతి, అల్లం రాజు, గోపగాని కొమురయ్య, కొక్కుల సదానందం, క్యాతం మార్కండేయ, బొజ్జం వేణు, చిలకల సదానందం, శంకిశాల మోహన్ రావు, ఏలేటి రామయ్య పల్లె సర్పంచ్ కొడారి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తకొండ జాతరలో కట్టుదిట్టమైన భద్రత

## - 400 మంది పోలీసులతో భారీ బందోబస్తు
## - నిఘా నీడలో జాతర పరిసరాలు
## - సెంట్రల్ జోన్ డీసీపీ కవిత



భీమదేవరపల్లి, జనవరి 13 (మేజర్ న్యూస్ సూర్య): కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల జాతరకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు సెంట్రల్ జోన్ డీసీపీ కవిత తెలిపారు. మంగళవారం కొత్తకొండ జాతర ప్రాంగణంలో పోలీసు సిబ్బందికి బందోబస్తుపై ఆమె దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఆమె, బుధవారం నుంచి శనివారం వరకు జాతర పరిసర ప్రాంతాలు పూర్తిగా పోలీసుల ఆధీనంలో ఉంటాయన్నారు. జాతర బందోబస్తుకు భారీగా పోలీస్ బలగాలను మోహరించినట్లు తెలిపారు. మొత్తం 400 మంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లు పూర్తి చేశామని వెల్లడించారు. ఇందులో 2 ఏసీపీలు, 10 మంది సీఐలు, 25 మంది ఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లతో పాటు టాస్క్‌ఫోర్స్, షీ టీమ్స్, స్పెషల్ పార్టీ బృందాలు బందోబస్తులో పాల్గొంటున్నాయని పేర్కొన్నారు. ఆలయానికి వచ్చే అన్ని మార్గాల్లో చెక్‌పోస్టులు, భారీ గేట్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. చైన్ స్నాచర్లు, పిక్‌పాకెటర్లు, మహిళలపై ఈవ్‌టీజింగ్‌కు పాల్పడే వారిపై ప్రత్యేక దృష్టి సారించి నిరంతరం పర్యవేక్షణ ఉంటుందన్నారు. జాతర పరిసరాల్లో సుమారు 50 సీసీ కెమెరాలు, రెండు డ్రోన్ కెమెరాల ద్వారా అనుక్షణం నిఘా కొనసాగుతుందని తెలిపారు. తొక్కిసలాట వంటి ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టామని, భక్తులు పోలీసులకు సహకరించాలని ఆమె కోరారు. భక్తులకు ఇబ్బందులు కలిగించేలా ఎవరైనా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జాతర ప్రాంతం మొత్తం నిఘా నీడలో ఉంటుందని, భక్తులు ప్రశాంతంగా స్వామివారి దర్శనం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాజీపేట ఏసీపీ పింగిలి ప్రశాంత్ రెడ్డి, ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, ఎస్ఐలు రాజు, దివ్య, ప్రవీణ్ కుమార్ తదితర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# డీసీసీ మెడికల్ అండ్ హెల్త్ వింగ్ మండల బాధ్యులుగా సంగి నాగరాజు



దేవరుప్పుల జనవరి 13 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ డాక్టర్స్ సెల్ మెడికల్ అండ్ హెల్త్ వింగ్ దేవరుప్పుల మండల బాధ్యులుగా నియమితులైన మండలంలోని బంజర గ్రామానికి చెందిన సంగి నాగరాజు ను మంగళవారం జనగామ జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథరిటీ (ఆర్టీఏ) సభ్యులు చిలువేరు అభి గౌడ్, డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి డాక్టర్ లక్ష్మి నారాయణ నాయక్ లు నాగరాజును శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చిలువేరు అభి గౌడ్ నూతన కార్యవర్గ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో యువత పాత్ర అత్యంత కీలకమని మీలాంటి ఉత్సాహవంతులైన యువ నాయకులు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని మరింత ముందుకు నడిపించాలి అని పిలుపునిచ్చారు. పదవులు బాధ్యతతో కూడుకున్నవని, నిరంతరం ప్రజల పక్షాన నిలబడి సేవ చేయాలని ఆయన సూచించారు. యువత కేవలం రేపటి పౌరులే కాదు, నేటి రాజకీయ మార్పుకు చోదక శక్తులు సమాజంలో మార్పు తీసుకురావాలనే తపన, కష్టపడే తత్వం ఉన్న యువతకు పార్టీలో ఎప్పుడూ సముచిత స్థానం ఉంటుంది. క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, వాటి పరిష్కారం కోసం పోరాడే క్రమంలో మీకు ఏ అవసరం వచ్చినా నేను ముందుంటానన్నారు. మీ ఉత్సాహం పార్టీకి కొత్త ఊపిరి పోస్తుందని ఆకాంక్షిస్తున్నాను అని అన్నారు. ఈ కార్యాలయంలో ఓబీసీ జిల్లా చైర్మన్ లోకుంట్ల ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎరవాళ్ళ సుధాకర్ చింతకింది మల్లేష్ దూడల సిద్దయ్య వేమల సత్యనారాయణ డీసీసీ హెల్త్ చైర్మన్ డాక్టర్ సంతోష్ కుమార్ వైస్ చైర్మన్ మనోజ్ కుమార్ పాల్గొన్నారు.

# ఎస్సారెస్పీ కాలువ ఆక్రమణలపై ఉక్కుపాదం

## - 13 మందికి నోటీసులు





నల్లబెల్లి, జనవరి 13, మేజర్ న్యూస్ సూర్య : మండల పరిధిలోని ఎస్సారె-స్పీ డిబిఎం-38 కాలువ వద్ద అక్రమాలపై అధికారులు చర్యలు ప్రారంభించారు.కాలువ భూములను అక్రమంగా ఆక్రమించిన వ్యక్తులకు ఈనెల 7న మొదటి నోటీసులు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. నోటీసులు అందుకున్న వారిలో నాగేల్లి మహేందర్, బల్లాల రామస్వామి, నాన బోయిన రాజారాం, జన్ను సుదర్శన్,బత్తిని మల్లయ్య, తడుక అశోక్, బొజ్జ ఐలయ్య, బొద్దుల సారంగం,నంగునూరి మల్లచారి, పోతునూరు సుభాష్, పోతునూరి రమేష్, మొగిలి రమేష్, యాకయ్య ఉన్నట్లు వెల్లడించారు.ఈ నేపథ్యంలో సోమవారం కాలువ పరిధిలో మార్కింగ్ ప్రక్రియను నిర్వహించారు.అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలను స్పష్టంగా గుర్తించి హద్దులు నిర్ణయించారు. కాలువల పరిరక్షణలో భాగంగా ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని అధికారులు తెలిపారు.పై అధికారుల ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ప్రభుత్వ ఆస్తులను కాపాడుకునేందుకు ప్రజలు సహకరించాలని అధికారులు కోరారు.

# అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

## - కుడా చైర్మన్, డిసిసి ప్రెసిడెంట్ ఇనగాల వెంకట్రామిరెడ్డి





హనుమకొండ, జనవరి 13, మేజర్ న్యూస్ సూర్య,అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కూడా చైర్మన్, డిసిసి ప్రెసిడెంట్ ఇనగాల వెంకట్రామిరెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం కాళోజి కళాక్షేత్రంలో నూతనంగా నిర్మిస్తున్న కూడా ఆఫీస్ పనులను వరంగల్ కూడా చైర్మన్, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

# ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యములో ముగ్గుల పోటీలు





జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి జనవరి 13 మేజర్ న్యూస్) : సంక్రాంతి పండుగ సందర్భంగా ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యములో దత్తత గ్రామము అయిన ఓబుళకేశవపూర్ గ్రామములో ముగ్గుల పోటీలను ఘణముగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలలో గెలిచిన వారికీ గ్రామ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ గ్రామ కార్యదర్శి చేతులమిదిగా బహుమతులను అందివ్వడం జరిగింది. సంక్రాంతి పండుగ సందర్భంగా మా గ్రామములోని మహిళలకు సంస్కృతి సప్రదాయాలకు చిహ్నామిగా భావించే ముగ్గులను అలాంటి కార్యక్రమము నిర్వహించి బహుమతులను ఇవ్వడం చాలా సంతోషకారం అని జన్నంపల్లి జనార్ధన్ తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో గ్రామ ఉప సర్పంచ్ ముక్కు కరుణాకర్, గ్రామ కార్యదర్శి ఎర్త్ ఫౌండేషన్ డైరెక్టర్ వెన్నెల కోఆర్డినేటర్స్ రాజు, అంజనేయులు, నిహారిక వాలంటీర్ సభిత మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఎరువులు వేయని ఆకుకూరలు

- ఇష్టపడుతున్న ప్రజలు
- తన అమ్మ తోడ పుట్టిన చిన్నమ్మ పెద్దమ్మల సహాయంతో సాగు









గార్ల, 13 జనవరి సూర్య (మేజర్ న్యూస్) మండల కేంద్రం, జీవంజిపల్లి వీధికి చెందిన వికలాంగురాలు సిరిపంగి సావిత్రి నివాస ప్రాంగణంలోని కొద్దిపాటి పెరటిలో తోట కూర, పాల కూర , చుక్క కూర , మెంతు కూర , కోతి మీరా కూర ,పూదీన కూర , తెల్ల, ఎర్రి గోంగూర , తెల్ల, నల్ల వంకాయలు , 9. సహాజ మిరప కాయలు, ముద్దరిక్క బంతి పువ్వులు, కనకాంబ్రాలు, గులాబీ పువ్వులు ,సాగు చేస్తున్న దృశ్యాలు మంగళవారం సూర్య దిన పత్రిక ప్రతినిధి కంట పడ్డాయి.

# గంగపుత్రులకు అండగా బిఆర్ఎస్

- గంగపుత్ర ఫిషర్మెన్ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



మహబూబాబాద్ సూర్య ప్రతినిధి జనవరి 13మేజర్ న్యూస్): గంగపుత్ర ఫిషర్మెన్ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ ఆవిష్కరించారు.మంగళవారం మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ క్యాంప్ కార్యాలయంలో గంగపుత్ర ఫిషర్మెన్ సంఘం నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ గంగపుత్రులకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని, గంగపుత్రులంటేనే చేపల వృత్తిపై జీవించేవారని చేపలు పట్టే సమయంలో ఏర్పడే ఇబ్బందులను అధిగమించి వృత్తిని కొనసాగాలించాలన్నారు.కష్ట ,నష్టాలు ఏర్పడినప్పుడు సహాయం చేయడానికి ఎల్లవేళలా బిఆర్ ఎస్ పార్టీ ముందుంటానని తెలిపారు.ఈ కార్యక్రమములో అధ్యక్షులు దేశబోయిన రాధాకృష్ణ ,కార్యదర్శి పొక్కుల శ్రీనివాస్, కోశాధికారి దేశబోయిన శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులు డోలి శేఖర్ ,మైస వెంకటేశ్వర్లు,చంద్రగిరి, యాదగిరి,నాగుల శ్రీధర్,డోలి వీరేందర్, గంగపుత్ర సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ప్రాణాలను కాపాడే కవచం

- రోడ్డు భద్రత నియమాలు పాటించాలి
- ఎస్పీ డాక్టర్ శబరీష్



మహబూబాబాద్ సూర్య ప్రతినిధి జనవరి 13మేజర్ న్యూస్; హెల్మెట్ ప్రాణాలను కాపాడే కవచమని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ అన్నారు.మంగళవారంజిల్లా వ్యాప్తంగా అరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమాల మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి, ఈదులపూసపల్లి గ్రామంలో, పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరైవ్ అలైవ్ అనేది కేవలం నినాదం కాదని-- రోడ్డు భద్రత కోసం సాగే ఉద్యమమని అన్నారు.జనవరి 13 నుండి 24 వరకు జిల్లా వ్యాప్తంగా అలైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.దేశంలోనే తొలిసారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, డీజీపీ శివదర్ రెడ్డి నేత్రత్వంలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా అరైవ్ అలైవ్ అనే వినూతన అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించిందని, ఈ కార్యక్రమం జిల్లా పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో ప్రారంభించడం జరిగిందని తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతో ఒక ఉద్యమంలా ముందుకు సాగాలని ,ప్రతి వ్యక్తి సురక్షితంగా ఇంటికి చేరాలన్న ఆశ వారి కుటుంబ సభ్యుల్లో ఉంటుందని, రోడ్డు ప్రమాదాల్లో ప్రాణ నష్టం జరిగితే, ఆ కుటుంబాల బాధను ఎవరూ తీర్చలేరని, అలాంటి దుస్థితి మరెక్కడా జరగకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని అన్నారు.అంతేకాకుండా రోడ్డు ప్రమాదాలు యాదృచ్ఛికంగా జరగవని, మన నిర్లక్ష్యం, అతివేగం అజాగ్రత్త వల్లే ఎక్కువగా జరుగుతాయని తెలిపారు. హెల్మెట్ ధరించడం చలానాల నుంచి తప్పించుకోవడానికి కాదు, మీ ప్రాణాన్ని కాపాడే కవచం అని ప్రతి వాహనదారుడు గ్రహించి తప్పనిసరిగా ధరించాలని సూచించారు.మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అనేక కుటుంబాలు తమ ప్రధాన ఆదారాన్ని కోల్పోయి వీధిన పడుతున్నాయని, ఆటో డ్రైవర్లు ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానానికి చేర్చే బాధ్యతను గుర్తుంచుకోవాలని అన్నారు.మొబైల్ ఫోన్ వినియోగం, అతివేగం, రాంగ్ రూట్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ చేయవద్దని కోరారు.అరైవ్ ,అలైవ్ అవగాహన కార్యక్రమాలు జిల్లా పరిధిలోని అన్ని పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ సభలలో పోలీస్ అధికారులు నిర్వహించనున్నారని, జనవరి 24 వరకు ఈ కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజలు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందిస్తూ,బాధ్యతగా వాహనాలు నడిపి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ సరవయ్య, రూరల్ ఎస్ఐ దీపిక, ఈదులపూసపల్లి సర్పంచ్, ఉపసర్పంచ్, ఆటో యూనియన్ సభ్యులు, రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారు, ప్రమాదాల్లో మరణించిన వారి కుటుంబ సభ్యులు, యువకులు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# సోమేశ్వర్ కుటుంబానికి ఏఐటీయూసీ కార్మికులు ఆర్థిక సహాయం



దేవరుప్పుల జనవరి 13 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన హమాలీ కార్మికుడు దండెంపల్లి సోమేశ్వర్ గుండె సమస్యతో హఠాత్ మరణం పొందగా తోటి ఏఐటీయూసీ అనుబంధ సంఘం హమాలీ కార్మికులు మంగళవారం వారి ఇంటికి వెళ్లి సోమేశ్వర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.15 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి మండల అధ్యక్షుడు గోడిశాల శ్రీనివాస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కారుపోతుల శ్రీను ఉపాధ్యక్షుడు ఉప్పుల అంజయ్య కార్మికులు మన్నూరి రాములు చిట్టబోయిన రమేష్ కారుపోతుల సోమయ్య ఉప్పుల జెన్నయ్య కారుపోతుల ఉమేష్ కావటి చంద్రు తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా పారిశుధ్య పనులు



గార్ల, 13 జనవరి సూర్య (మేజర్ న్యూస్) గత కొద్ది రోజులుగా వీధుల్లోని రోడ్లకు ఇరువైపుల ఉన్న కాలువల్లో మురికి నీరు ఎక్కడికక్కడ నిలిచి దురవాసన, దోమలతో ఇబ్బందులు పడుతున్న విషయం ఆ ప్రాంత ప్రజల ద్వారా స్థానిక మేజర్ పంచాయతీ సర్పంచ్ బానోత్ పార్వతి హతీరామ్ నాయక్ తెలుసుకొని, జీ పీ సిబ్బందితో పారిశుద్ధ పనులు ముమ్మరంగా చేపిస్తున్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జీవంజిపల్లి వీధిలో రోడ్లకు ఇరువైపుల ఉన్న కాలువల్లో పేరుక పోయిన మురికి నీళ్ళు, మట్టి, చెత్తతో పాటు రోడ్ల పక్కన ఎడ పెడ పెరిగిన పిచ్చి మొక్కలను తొలగిస్తున్న పంచాయితీ కార్మికులు.

# నెల్లుట్లలో ఘనంగా జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు

- హెల్మెట్లు పంపిణీ చేసిన సర్పంచ్ రామకృష్ణ
- వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ ఆదేశాల మేరకు రోడ్డు భద్రత అవగాహణ కార్యక్రమం
- ట్రాఫిక్ నియమాలు పాటించండి
- ప్రాణాలు కాపాడుకోండి ఎస్ఐ శ్రావణ్ కుమార్





లింగాలఘణపూర్ జనవరి 13 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాలఘణపూర్ ఎస్ఐ బండి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో నెల్లుట్ల సర్పంచ్ నర్సింగ రామకృష్ణ రోడ్ భద్రత కార్యక్రమం ప్రారంభించడం జరిగింది.రోడ్డు ప్రమాదాల వల్ల చనిపోయే వారి సంఖ్య క్యాన్సర్ వ్యాధి వల్ల చనిపోయేవారి కంటే ఎక్కువగా ఉందని ఆయన పేర్కొన్నారు. అందుకే భారత ప్రభుత్వం రోడ్డు భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. జరుగుతున్న ప్రమాదాలలో 50% కంటే ఎక్కువ ప్రమాదాలు 35 ఏళ్ల లోపు ఉన్న యువత వల్లే జరుగుతున్నాయి.రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ముఖ్యంగా పాఠశాల విద్యార్థులపై దృష్టి పెట్టడం జరిగింది, తద్వారా చిన్నతనం నుండే వారికి ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెరుగుతుంది.రేపటి తరం భవిష్యత్తు విద్యార్థులే కాబట్టి, వారు రోడ్డు నియమాలను పాటిస్తూ తమ కుటుంబాలను కూడా సురక్షితంగా ఉంచుతారనే నమ్మకంతో వారిని ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేశారు.భద్రత అంటే మన బాధ్యత ప్రమాదాలను నివారిద్దాం మెరుగైన సమాజాన్ని నిర్మిద్దాం అని ప్రతిజ్ఞ చేపించారు.ట్రాఫిక్ నిబంధనలను తప్పక పాటించాలి.మద్యం సేవించి వాహనాలు నడపకూడదు రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలి. రోడ్ భద్రతా అవగాహన కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపారు.గుర్తుంచుకోండి, మీ ఇంట్లో మీ కోసం మీ కుటుంబ సభ్యులు వేచి చూస్తుంటారు అని ప్రజలకు తెలియజేసారు. సర్పంచ్ నర్సింగ రామకృష్ణ మాట్లాడుతూ :రహదారి భద్రత కార్యక్రమంలో భాగంగా నావంతు సహాయంగా 20 హెల్మెట్ సొంత ఖర్చులతో ఇప్పించటం జరిగింది ప్రయాణం సురక్షితంగా సాగడమే మా మొదటి ప్రాధాన్యత. వాహనం నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి. ద్విచక్ర వాహనదారులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలి, కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలి.మితిమీరిన వేగం, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ప్రాణాంతకం కావచ్చు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా మీ ప్రాణాలనే కాకుండా ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలో పడేయకండి.రహదారి భద్రత - అందరి బాధ్యత."ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రోండ్ల శ్రీనివాస్ రెడ్డి,ఉప సర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్,గ్రామశాఖ అధ్యక్షుడు బత్తిని అశోక్ కుమార్ గౌడ్, గుర్రం బాలరాజు గౌడ్, వార్డ్ మెంబర్స్ : శ్రీవాణి, అజయ్, వేణుగౌడ్, నాయకులు కుర్రెముల రమేష్ గౌడ్, మారబోయిన వేణు,సతీష్, కుర్రెమూల లక్ష్మీనారాయణ, మొటికె సంపత్, మాజీ ఉప సర్పంచ్ నర్సింగ ఎల్లస్వామి,కొయ్యడ సుమన్, బొజ్జం ప్రభాకర్, కొమ్మరాజుల కొమురయ్య,నరసింగ ప్రభాకర్ మాటూరి రాజు గౌడ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## వైద్యాధికారికి వినతి పత్రం అందజేత



దంతాలపల్లి, జనవరి 13 మేజర్ న్యూస్ (సూర్య):వైద్యశాఖలోని ఎన్ హెచ్ ఏం ఉద్యోగుల వేతన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండల వైద్యాధికారి కవితకి మంగళవారం ఎన్హెచ్ఎం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగు నెలల నుండి వేతనాలు రావడం లేదని, ఈ నెల 13 నుండి 22 వరకు తమ వేతానాలను చెల్లించాలని,ప్రతి నెల 1 న వేతనాలు చెల్లించాలని లేని యెడల సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. 14 నుండి విధుల్లో ఉండే ఉద్యోగులు నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలపాలన్నారు.కార్యక్రమంలో డాక్టర్ అనూషా, ఎంఎల్హెచ్పిలు మమత, అంజలి, మహేశ్వరి,ఏఎన్ఎంలునిర్మల,విజయ,స్వర్ణ,డిఈఓ వినోద్ పాల్గొన్నారు.

## కొత్తకొండ జాతరలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి

### - ఎంపీడీవో వీరేశం



భీమదేవరపల్లి, జనవరి 13(మేజర్ న్యూస్ సూర్య): కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల జాతర సందర్భంగా పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు భీమదేవరపల్లి మండల ఎంపీడీవో వీరేశం తెలిపారు. జాతర పరిసర ప్రాంతాలను మూడు జోన్లు, తొమ్మిది క్లస్టర్లుగా విభజించి పారిశుద్ధ్య పనులను చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. నేటి నుంచి ఈ నెల 18వ తేదీ వరకు పంచాయతీ కార్యదర్శులు యుద్ధప్రాతిపదికన పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించాలని ఆదేశించారు. రెండు షిఫ్టుల వారిగా సిబ్బందిని కేటాయించినట్లు ఆయన వివరించారు. భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్, శాయంపేట, ఆత్మకూరు మండలాలకు చెందిన పంచాయతీ అధికారులు నాగరాజు, రవి, చేతన్‌కుమార్, రజిత, యోగితతో పాటు 40 మంది పంచాయతీ కార్యదర్శులు, 140 మంది పారిశుద్ధ్య కార్మికులు జాతర విధుల్లో పాల్గొంటారని తెలిపారు. డీఎల్పీవో రవిబాబు పర్యవేక్షకులుగా వ్యవహరిస్తారని చెప్పారు. సిబ్బంది సమన్వయంతో పనిచేసి జాతరను విజయవంతం చేయాలని ఎంపీడీవో కోరారు. జాతరలో పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని పారిశుద్ధ్య సిబ్బందిని ఎంపీడీవో హెచ్చరించారు.

## వార్త దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

### - ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలవాలి
### - ఎమ్మెల్యే కోరం కనకయ్య



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,జనవరి 13.ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వార్త దినపత్రిక వారధిగా నిలవాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆకాంక్షించారు.మంగళవారం బయ్యారం మండల కేంద్రంలోని బయ్యారం ప్రెస్ క్లబ్ కార్యాలయంలో వార్త దినపత్రిక వార్షిక క్యాలెండరును ఎమ్మెల్యే కోరం కనకయ్య,సోసైటీ మాజీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డితో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తూ సమస్యలను పరిష్కరించడంలో 'వార్త' దినపత్రిక ముందు వరుసలో ఉందని అభినందించారు.రానున్న రోజుల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి పెద్ద ఎత్తున తీసుకవెళ్లేందుకు 'వార్త' దినపత్రిక దోహదపడాలన్నారు. ప్రభుత్వ పథకాలు చిట్టచివరి లబ్ధిదారునికి చేరడమే ప్రభుత్వ లక్ష్యమని,అందుకు పత్రికలు తమ వంతుగా కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గార్ల బయ్యారం సిఐ రవీందర్, ఎస్సై తిరుపతి,కొత్తపేట సర్పంచ్ ప్రవీణ్ నాయక్,తిరుమల ప్రభాకర్ రెడ్డి,సూరం సుధాకర్ రెడ్డి, వెంకటపతి,రాసామల్ల నాగేశ్వరావు, వీరబోయిన సంపత్,పగడాల శ్రీనివాస్,వేల్పుల శ్రీను,బయ్యారం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సుమన్ రెడ్డి,నాయిని ఇంద్రారెడ్డి,వెంకట్రావు, కపిల్, నర్సయ్య, యూసుఫ్, వినయ్, బి .స్వామి.సంపత్,పాల్గొన్నారు.

# ఆత్మకూర్‌లో 'అరైవ్ అండ్ అలైవ్ణ అవగాహన కార్యక్రమం

## - ఆత్మకూరు సిఐ ఆర్. సంతోష్




ఆత్మకూరు జనవరి 13, మేజర్ న్యూస్ (సూర్య): జిల్లా పోలీస్ కమిషనర్ (సీపీ) ఆదేశాల మేరకు మంగళవారం ఆత్మకూరు లో 'అరైవ్ అండ్ అలైవ్ణ అవగాహన కార్యక్రమాన్ని ఆత్మకూరు సిఐ ఆర్. సంతోష్ పోలీస్ సిబ్బందితో కలిసి నిర్వహించినట్లు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ప్రజలకు రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పించామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, మైనర్ల డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపడం, సీటుబెల్ట్ ధరించకుండా కార్లు నడపడం, ట్రిపుల్ రైడింగ్, వాహనాలు నడుపుతూ సెల్‌ఫోన్ వినియోగం, అధిక వేగం మరియు నిర్లక్ష్య డ్రైవింగ్ వల్ల కలిగే ప్రమాదాల వలన ప్రాణ నష్టం గురించి వివరించామన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించడంలో ప్రతి వాహనదారుడు బాధ్యతగా వ్యవహరించాలని, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ప్రజలకు సూచించి నట్లు సీఐ చెప్పారు. ఈ కార్యక్రమానికి యువకుల నుండి మంచి స్పందన లభించిందని వారు పేర్కొన్నారు.

# చరవాణిలో రెడ్డిరాజుల ఎల్లప్పకు పరామర్శ

## - టీపీసీసీ వైస్ చైర్మన్ ఝాన్సీ రెడ్డి



దేవరుప్పుల జనవరి 13 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన టీపీసీసీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ రెడ్డిరాజుల ఎల్లప్ప కిడ్నీ స్టోన్ సమస్యతో బాధపడుతూ గతవారం హైద్రాబాద్ నీమ్స్ హాస్పిటల్ లో చికిత్స తీసుకోని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా మంగళవారం ఉదయం ఎల్లప్పకు ఫోన్ చేసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న టీపీసీసీ వైస్ చైర్మన్ ఝాన్సీరెడ్డి. ఆ సమయంలో ఎల్లప్ప వెంట ఆయన సోదరుడు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రెడ్డిరాజుల రమేష్ తదితరులు ఉన్నారు.

# తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల జిల్లా ప్రధాన కార్యదర్శిగా ముచ్చనపల్లి సంధ్య రవి ఎన్నిక

## - జనవరి 20న కళాకారుల పోరు దీక్షకు చలో ఇందిరా పార్క్



బచ్చన్నపేట జనవరి 12 మేజర్ న్యూస్ (సూర్య) : తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బచ్చన్నపేట మండలం నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ముచనపల్లి సంధ్య రవిని, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మలిదశ ఉద్యమం నుండి తెలంగాణ రాష్ట్రం ఏర్పడే వరకు తమ వంతు ఆటపాటలతోటి ప్రజలను ఉత్తేజపరుస్తూ చైతన్యం చేశారు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో 550 మందికి సాంస్కృతిగా సారధిలో ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది ఆ ఉద్యోగాలలో మాకు అనగా ముచ్చనపల్లి సంధ్య రవి, మరియు శైలజ ఇతర కళాకారులకు ఇంటర్వ్యూలేటర్లు రావడం జరిగింది ఈ యొక్క సాంస్కృతిక సారధి మాకు ఇంటర్వ్యూ లెటర్లు పంపించిన బడా నాయకుల జాప్యంతో మాకు అన్యం జరిగింది తెలంగాణ ఉద్యమంలో పోరులో కొంతమందికి ఆటపాట తెలియని వ్యక్తులకు సంస్కృత సారధి ఆధ్వర్యంలో లబ్ధి పొందుతున్నారు నిజమైన కళాకారులకు అన్యాయం జరిగింది కాబట్టి జనవరి 20వ తారీకు నాడు జరిగే నిరుద్యోగ కళాకారుల పోరు దీక్షకు ఇందిరాపార్క్ వద్దకు బచ్చన్నపేట మండల నిరుద్యోగ కళాకారులు అందరు కూడా హాజరుకావాలని జిల్లా ప్రధాన కార్యదర్శి సంధ్య రవి పిలుపునిచ్చారు.



# నాగమ్మ భౌతికదేహానికి నివాళులర్పించిన పల్లా సుందర్ రాంరెడ్డి



దేవరుప్పుల జనవరి 13 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని నీర్మాల గ్రామానికి చెందిన బల్లి నాగమ్మ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించగా మంగళవారం వారి భౌతిక దేహాన్ని సందర్శించి పూల మాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి రెడ్డి. ఈ కార్యక్రమంలో వారి వెంట ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# నెల్లుట్ల వార్డు మెంబర్ వంగ సతీష్‌ను పరామర్శించిన సర్పంచ్ నర్సింగ రామకృష్ణ మరియు నాయకులు



లింగాలఘణపురం జనవరి 13 మేజర్ న్యూస్ (సూర్య) : నెల్లుట్ల గ్రామ పంచాయతీ వార్డు మెంబర్ వంగ సతీష్ మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో మంగళవారం గ్రామ సర్పంచ్ నర్సింగ రామకృష్ణ సతీష్ నివాసానికి వెళ్లి వారిని పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్న సర్పంచ్, ఆయనకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని కుటుంబ సభ్యులకు సూచించారు. సతీష్ త్వరగా కోలుకొని మళ్ళీ ప్రజా సేవలో నిమగ్నం కావాలని ఆయన ఆకాంక్షించారు. పరామర్శ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బత్తిని అశోక్ కుమార్ గౌడ్, ఉప సర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్ పాల్గొన్నారు. అదేవిధంగా వార్డ్ మెంబర్స్ గొరిగే సందీప్, నల్ల అజయ్, నల్ల విల్సన్, బండారు మమత మరియు సీనియర్ నాయకులు కుర్రెముల రమేష్, బొజ్జం ప్రభాకర్, మారబోయిన సతీష్, కొత్తకొండ గంగాధర్, గొరిగి మధు తదితరులు పాల్గొని సతీష్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

# సంక్రాంతి సందర్భంగా కొత్తపేటలో ముగ్గుల పోటీలు

## - ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,జనవరి 13.సంస్కృతి,సంప్రదాయాలకు ముగ్గుల పోటీలు ప్రతిబింబమనీ ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు.బయ్యారం మండలంలోని కొత్తపేట గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో మంగళవారం సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీల నిర్వహించారు.గెలుపొందిన మహిళలకు ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,ఉప సర్పంచ్ వీరభద్రం,ఇతర వార్డు సభ్యులు చల్లా సురేష్, బొమ్మకంటి రాంబాబు,మాచర్ల చుక్కయ్య, భూక్యా సాల్కి, గ్రామంలో ని మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణలక్ష్మి,సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

## - ఎమ్మెల్యే కోరం కనకయ్య



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,జనవరి 13. మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో తాహసిల్దార్ నాగరాజ్,ఎంపిడిఓ దీపిక అధ్యక్షతన కల్యాణలక్ష్మి,సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని ఆసరా పెన్షన్,సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు,కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ ద్వారా పేద ప్రజలను ఆదుకోవడం జరుగుతుందని అన్నారు.మండలంలో ఇప్పటివరకు ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన తర్వాత మండలంలో 541 మందికి ఐదు కోట్ల 48 లక్షల 63 వేల,568 రూపాయలను ప్రజలకు వివిధ పథకాల్లో భాగంగా చెక్కులను అందజేసినట్లు తెలిపారు. మంగళవారం మండలంలో 51 మంది కళ్యాణ లక్ష్మి చెక్కులను,29 సీఎంఆర్ రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేసి మహిళలకు, రోగులకు ఆసరాగా నిలిచినట్లు తెలిపారు.సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేసి మిఠాయి లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బయ్యారం సర్పంచ్ గుగులోత్ శాంతి,కొత్తపేట సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్,జగ్గు తండ సర్పంచ్ బొల్లి జయంతి,మాజీ సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,సిఐ రవీందర్,ఎస్సై తిరుపతి,ఇతర సర్పంచులు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# రంగవల్లిలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

## - సీఐ రవీందర్



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,జనవరి 13. సంక్రాంతి పండుగ సందర్భంగా కొత్తపేట లో సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా గార్ల బయ్యారం సీఐ రవీందర్,ఎస్ఐ తిరుపతితో కలిసి పాల్గొని రోడ్డు భద్రత యొక్క ప్రాముఖ్యత గురించి మహిళలకు, యువకులకు అవగాహన కల్పించారు.రోడ్డు ట్రాఫిక్ గాయాలు ఒక ముఖ్యమైన ప్రజారోగ్య సమస్యగా మిగిలిపోయాయని తెలుసుకోవడం ముఖ్యమని ప్రజలకు,పోలీసుల మధ్య అంతరాన్ని తగ్గిస్తూ రోడ్డు భద్రత యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు.సెల్ ఫోన్ డ్రైవింగ్, హెల్మెట్ ధరించడం,సీట్ బెల్ట్, డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రాఫిక్ నియమాల గురించి కూడా వారు వారికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చల్లా సురేష్, బొమ్మకంటి రాంబాబు,మాచర్ల చుక్కయ్య పాల్గొన్నారు.

# సమ్మె బాటలో నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులు

- కుటుంబం గడవక కాలం నెట్టుకొస్తున్న ఎన్‌హెచ్‌ఎంలు
- జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఎన్‌హెచ్‌ఎం కమిషనర్ కార్యాలయంలో సమ్మె నోటీసు

పెద్దవంగర: జనవరి 13: (సూర్య న్యూస్): గత నాలుగు నెలలుగా వేతనాల కోసం ఎదురుచూసి చూసి ఎన్నో ఇబ్బందులకు గురవుతూ ఉద్యోగం చేసుకుంటూ ఇటు కుటుంబ భారంతో కూడా ప్రజల ఆరోగ్యం కోసం ఎన్ హెచ్ ఎం ఉద్యోగస్తులు ఎన్నో కష్టాలు అనుభవిస్తున్నారు. కొంతమందికి దసరా ముందు నుండి సంక్రాంతి వరకు జీతం లేకపోవడం గమనార్హం. ప్రతి పండగముందు ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగస్తులకు జీతాలు ఇవ్వకపోవడం చాలా బాధాకరమని అన్నారు. ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు చాలీచాలని జీతాలతో ఎలాంటి బెనిఫిట్స్ లేకుండా కూడా ఉద్యోగం కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ పథకాలని పల్లెల సామాన్య ప్రజల వరకు చేరవేసేది ఎన్ హెచ్‌ఎం ఉద్యోగి మాత్రమేనని ప్రభుత్వం గుర్తుంచుకోవాలన్నారు.నేడు అనగా ఈ నెల 14 తేదీ నుండి 21 తేదీ వరకు నల్ల బ్యాడ్జీలు పెట్టుకుని వైద్య ఆరోగ్య సేవలను కొనసాగించు కుంటూ సామాన్య ప్రజానీకానికి ఇబ్బంది కలగకుండా నిరసనలు తెలియజేస్తామ న్నారు. 21వ తారీఖు వరకు జీతం పడకపోతే 22 తారీఖు రోజు సమ్మెకు దిగుతామని ఎన్ హెచ్ ఎం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు తెలియజేశారు. దయచేసి ప్రభుత్వాన్ని కోరుకునేది ఏమిటంటే ఇలా వేతనాల కోసం ఇబ్బంది పెట్టకుండా ప్రతి నెల 1 నుండి 5వ తారీఖు లోపు ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులందరికి వేతనాలు అందించాలని మహబూబాబాద్ డిస్ట్రిక్ట్ ఎన్ హెచ్‌ఎం జేఏసీ డిమాండ్ చేస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ఎన్ హెచ్ ఎం జేఏసీ అధికారులు తెలిపారు.




# విద్యుత్ వినియోగదారులకు శుభాకాంక్షలు

- విద్యుత్ వినియోగదారులకు ఉప ముఖ్యమంత్రి నూతన సంవత్సర , సంక్రాంతి శుభాకాంక్షల లేఖలు
- క్షేత్రస్థాయిలో వినియోగదారులను కలుస్తున్న విద్యుత్ శాఖ అధికారులు
- గృహ జ్యోతి, వ్యవసాయ లబ్ధిదారులకు అందజేత
- ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా విద్యుత్ అధికారులు: ఎస్ఈ విజేందర్ రెడ్డి

పెద్దవంగర: జనవరి 13: (సూర్య న్యూస్):తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక , విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశాల మేరకు విద్యుత్ వినియోగదారులతో ప్రత్యక్ష సంబంధాలను బలోపేతం చేసేందుకు విద్యుత్ పంపిణీ సంస్థలు ( డిస్కమ్స్) ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టాయి. ఇందులో భాగంగా మంగళవారం మండలంలోని వివిధ గ్రామాలలో గృహ జ్యోతి లబ్ధిదారులకు మరియు వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షల సందేశ లేఖలను అందజేస్తున్నట్లు మహబూబాబాద్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎస్ ఈ .పి.విజేందర్ రెడ్డి తెలిపారు.వినియోగదారుడి పేరు, సర్వీస్ కనెక్షన్ నెంబర్‌తో వ్యక్తిగతంగా అడ్రస్ చేసిన ఈ లేఖలను టిజిఎన్పీడీసీఎల్ అధికారులు స్వయంగా వినియోగదారుల గృహాలను సందర్శించి అందజేస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా మొత్తం 52,82,498 మంది గృహ జ్యోతి లబ్దిదారులు, 30,03,813 మంది వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు నేరుగా లేఖలను అందచేస్తున్నామని పేర్కొన్నారు . వినియోగదారులు మరియు అధికారుల మధ్య సత్సంబంధాలను మెరుగుపరచడం, భవిష్యత్తులో మరింత పారదర్శకమైన, వేగవంతమైన సేవలను అందించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని ఎస్ఈ వివరించారు.తమ పేరుతో నేరుగా ఉప ముఖ్యమంత్రి నుండి శుభాకాంక్షల లేఖ అందడం పట్ల వినియోగదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తమ పట్ల చూపిస్తున్న ఈ ప్రత్యేక చొరవ, ప్రజల సంక్షేమం పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని వారు పేర్కొంటున్నారు.



## పాము కాటుకు గురై చికిత్స పొందుతున్న బాధితునికి పరామర్శ

- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు



దేవరుప్పుల జనవరి 13 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు చింత వెంకన్న కుమారుడు చింత వంశీ ప్రమాదవశాత్తు పాముకాటుకు గురై జనగామ ఏరియా హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి టీపీసీసీ వైస్ చైర్మన్ ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ దేవరుప్పుల మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు మంగళవారం జనగామ ఏరియా ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న చింత వంశీ ని పరామర్శించి డాక్టర్లను సంప్రదించి అతని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు కొంగరి ఉమేష్ వార్డు సభ్యులు చింత అశోక్ మండల నాయకులు చింత కుమార్ పల్ల శేఖర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారా అమ్మినా తయారు చేసినా చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు

- ఎక్సైజ్ సీఐ ఎన్ బిక్షపతి
- నాటు సారా అమ్మకం కేంద్రాలపై దాడులు




గూడూరు జనవరి 13 మేజర్ న్యూస్ (సూర్య): నాటు సారా అమ్మినా తయారు చేసినా చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ సీఐ ఎన్ బిక్షపతి అన్నారు,వరంగల్ డిప్యూటీ కమిషనర్ జి అంజన్ రావు మహబూబాబాద్ డిపి ఈవో బి కిరణ్ ఆదేశాల మేరకు, మంగళవారం రోజున గూడూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని చంద్రుగూడెం లో నాటు సారాయి అమ్మకం కేంద్రాలపై ఎక్సైజ్ సీఐ ఎన్ బిక్షపతి ఎక్సైజ్ సిబ్బందితో దాడులు నిర్వహించి ఒకరిపై కేసు నమోదు చేసి, ఇద్దరిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 6 లీటర్ల నాటు సారాయి స్వాధీనం చేసుకొని స్వర్ణపు సుగుణ, దోమ స్వరూప. లను గూడూరు తాసిల్దారు ఎదుట బైండోవర్ చేయడం జరిగిందని ఎక్సైజ్ సీఐ ఎన్ బిక్షపతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటు సారా కేంద్రాలపై నాటు సారా ముడి సరుకు రవాణా దారులపై నిఘా పెంచామని, నాటు సారా తయారుచేసిన, అమ్మిన, కొనినా, రవాణా చేసిన, నాటు సారా తయారీకి ఉపయోగించు ముడి పదార్థాలైన బెల్లం, పట్టిక, నాటు సారా తయారీకి వాడే చెక్కర ఈస్టులను కూడా అక్రమంగా రవాణా చేసిన నిలువ చేసిన చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకోబడతాయని ఇక ముందు కూడా విస్తృతంగా దాడులు నిర్వహించ నున్నామని, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోనున్నామని ఆయన అన్నారు.

## కొండగట్టుకు వెళ్లి మొక్కు తీర్చుకున్న కుంచపు సాంబయ్య దంపతులు



గూడూరు జనవరి 13 మేజర్ న్యూస్ (సూర్య): మేజర్ గ్రామపంచాయతీ గూడూరు సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్ సర్పంచ్ గా గెలిస్తే తన ఆరాధ్య దైవమైనటువంటి శ్రీ అభయ ఆంజనేయ స్వామి కొండగట్టుకు వస్తానని కుంచపుసాంబయ్య మొక్కుకొని సర్పంచ్ గా వాంకుడోత్ సునీత కొమ్మలు నాయక్ అఖండ విజయంతో గెలిచి సర్పంచ్ అవడంతో కుంచపు సాంబయ్య దంపతులు కొండగట్టుకు వెళ్లి మొక్కు తీర్చుకున్న తరువాత వాంకుడోత్ సునీత కొమ్మలు నాయక్ లను కలిసి ఆ ఆంజనేయ స్వామి గారి ప్రసాదం ఇచ్చి శాలువా కప్పి సన్మానించారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి శివరాత్రి సంపత్. గూడూరు టౌన్ కార్యదర్శి సూర శ్రీనివాస్.ఓర్సు శ్రీను ఊట్ల రాజేష్ పాల్గొన్నారు.

# భూ భారతి డాక్యుమెంట్ రైటర్‌లపై విచారణ జరపాలి

- మండలంలో రైతుల దగ్గర స్లాట్ బుక్ చేసి, రెవిన్యూ అధికారులకు కొంత ముట్టచెప్పాలని వేలల్లో అక్రమ వసూళ్లు
- రైతుల వద్ద అక్రమ వసూళ్లు మరియు రెవెన్యూ అధికారుల పాత్ర పై విచారణ చేయాలి
- ఇటీవల జిల్లాలో భూ భారతి లో చలాన్లు ఎడిట్ చేసి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టిన అక్రమార్కులు
- డాక్యుమెంట్ రైటర్లు మరియు రెవెన్యూ సిబ్బంది పాత్ర పై క్షుణ్ణంగా విచారణ జరపాలి
- తుప్పతి శ్రీనివాస్ తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర నాయకులు



బచ్చన్నపేట జనవరి 13 మేజర్ న్యూస్ (సూర్య) : బచ్చన్నపేట మండలం లో భూ భారతి రిజిస్ట్రేషన్ ల పై పూర్తి విచారణ చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర నాయకులు తుప్పతి శ్రీనివాస్ డిమాండ్ చేశారు .. ఇటీవల జనగాం జిల్లాలో భూ భారతి రిజిస్ట్రేషన్ ల లో భాగంగా కొంత మంది డాక్యుమెంట్ రైటర్లు మరియు మీసేవ నిర్వాహకులు ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టి వందలల్లో చలాన్లు కట్టి ,వేలల్లో కట్టినట్టు చలాన్లను ఎడిట్ చేసి తహశీల్దార్ కార్యాలయం లో రిజిస్ట్రేషన్లు జరిగిన నేపథ్యం లో ప్రభుత్వ ఖజానాకు కోట్లలో టోకరా వేసిన నేపథ్యం లో , బచ్చన్నపేట లో రైతులు స్లాట్ బుక్ చేసుకుందామని మండలం లోని డాక్యుమెంట్ రైటర్ల దగ్గరికి వస్తుండడం తో స్లాట్ తో పాటు అదనంగా రెవెన్యూ అధికారులకు వేలల్లో ముట్టజెప్పాలని వసూళ్ల దందా జరుగుతుంది .. సామాన్య రైతు రిజిస్ట్రేషన్ కు వస్తే ఇలా రెవిన్యూ అధికారుల పేర్లు చెప్పి అడ్డగోలు వసూళ్లకు పాల్పడుతున్న వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని మరియు భూ భారతి లో చాలాన్లు అన్ని సక్రమంగానే ఉన్నాయా లేదా చూడడం తో పాటు రెవెన్యూ అధికారుల పేరు చెప్పి డాక్యుమెంట్ రైటర్లు చేస్తున్న వసూళ్ల దందా మరియు రెవెన్యూ అధికారుల పాత్ర పై క్షుణ్ణంగా విచారణ జరపడం తో పాటు గత 2 సంవత్సరాల నుండి జరిగిన అన్ని రిజిస్ట్రేషన్ల పై విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

## అద్దె చెల్లించలేదని ఎంపీడీవో కార్యాలయానికి తాళం



పెద్దవంగర: జనవరి 13: (సూర్యా న్యూస్): అద్దె చెల్లించలేదని ఎంపీడీవో కార్యాలయానికి తాళం వేసిన ఘటన పెద్దవంగర మండలంలో చోటుచేసుకుంది. ఇంటి యజమాని తెలిపిన వివరాల ప్రకారం గత 30 నెలలుగా ఎంపీడీవో కార్యాలయం అద్దెకిరాయి ఇవ్వడంలేదని ఎన్నిసార్లు అడిగినా నిమ్మకు నీరతనట్లుగా అధికారులు వ్యవహరించడంతో ఆవేదన వ్యక్తం చేస్తూ మెయిన్ గేట్ కు తాళం వేయగా వెంటనే స్పందించిన ఎంపీడీవో వేణు మాధవ్ పై అధికారులతో మాట్లాడి త్వరలోనే పెండింగ్ లో ఉన్న అద్దె బకాయిలను చెల్లిస్తామని హామీ ఇచ్చారని యజమాని నారాయణ తెలిపారు.

## గెలవడంతో పాటుగాప్రజల మన్ననలు సాధించాలి

- ముఖ్యమంత్రి సలహాదారులు వేం
- వేం చేతుల మీదుగా శ్రీరామగిరి సర్పంచ్ ప్రశాంత్‌కి సత్కారం



నెల్లికుదురుజనవరి12మేజర్ న్యూస్(సూర్య) సర్పంచ్ గా గెలవడంతో పాటుగా గ్రామ అభివృద్ధికి తోడ్పడి ప్రజలమన్ననలు సాధించాలని ముఖ్యమంత్రి సలహాదారులు వేం.నరేందర్ రెడ్డి అన్నారు. మహబూబాబాద్ జిల్లాలోని పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనకోసంవెళ్తున్ననేపథ్యంలోవేం నరేందర్ రెడ్డిమార్గమధ్యలోనినెల్లికుదురు క్రాస్ రోడ్ వద్ద కాంగ్రెస్ శ్రేణులు స్వాగతం పలికిన అనంతరం ఇటివలె శ్రీరామగిరి నూతనసర్పంచ్ గాఎన్నికైన మాదరి ప్రశాంత్ నువేంనరేందర్ రెడ్డిశాలువాకప్పిసత్కరించా రు.అనంతరం వేం మాట్లాడుతూప్రజలు తనపై నమ్మకంగా సర్పంచ్‌గా గెలిపించినందుకు కృతజ్ఞతగా గ్రామఅభివృద్ధిబాధ్యతగాస్వీకరించి నిర్వహించాలని అన్నారు. ప్రశాంత్ మాట్లాడుతూ తనకుఆశీస్సులు ఇచ్చే కాంగ్రెస్ పెద్దలు వేం నరేందర్ రెడ్డి కి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మండల నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ గ్రామ అభివృద్ధికి పాటుపడతానని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవ రెడ్డి,మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు,మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్,ఆకుతోట సతీష్, పట్నంశెట్టి నాగరాజు, పెరుమాండ్ల జగన్ బాబుతదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా బాట కార్యక్రమం

- ప్రజాబాట కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ పెద్ది కృష్ణ మూర్తి గౌడ్



దేవరుప్పుల జనవరి 13 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండల కేంద్రంలోని కొత్తవాడలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా బాట కార్యక్రమాన్ని మంగళవారం దేవరుప్పుల గ్రామ సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులు, ప్రజలకు విద్యుత్ వినియోగంపై అవగాహన కల్పించారు. విద్యుత్ వృధాను అరికట్టడం, సకాలంలో బిల్లులు చెల్లించడం వంటి అంశాలపై సూచనలు చేశారు. విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని విద్యుత్ అధికారులు హామీ ఇచ్చారు. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి విద్యుత్ సమస్యలున్నా ఇంట్లో గాని వ్యవసాయ బావుల వద్ద గాని విద్యుత్ మీటర్లలో ఏమైనా సమస్యలున్నా విద్యుత్ నిర్వాహకులకు తెలుపాలని అన్నారు. ఎస్టీలకు విద్యుత్ వినియోగం లేకుంటే వారికి ఉచితంగా విద్యుత్ కనెక్షన్లు ఇస్తారని ప్రజలకు నాణ్యమైన అంతరాయం లేని విద్యుత్ ను అందించేందుకు సిఎం రేవంత్ సర్కార్ కృషి చేస్తుందని అలాగే విద్యుత్ ప్రమాదాల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ లైన్ మెన్ నర్సయ్య వార్డు సభ్యులు చిలుకూరి నర్సయ్య గోడిశాల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మండల యూత్ ఉపాధ్యక్షులు ఉప్పుల సాయి ప్రకాష్ ఉప్పుల అనిల్ విద్యుత్ సిబ్బంది కాంగ్రెస్ పార్టీ నాయకులు యువజన నాయకులు కార్యకర్తలు రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బోరింగు రిపేరు చేయించిన సర్పంచ్



నల్లబెల్లి ,జనవరి 13, మేజర్ న్యూస్ సూర్య, నల్లబెల్లి మండలం నందిగామ సర్పంచ్ భూక్య భాస్కర్ కటాక్షపూర్ చెరువు సమీపంలో చెడిపోయిన బోరింగు నిరుపయోగంగా ఉండడంతో స్పందించి రిపేరు చేయించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సర్పంచును అభినందించారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



పెద్దవంగర: జనవరి 13: (సూర్య న్యూస్): పెద్దవంగర మండల కేంద్రానికి చెందిన బోగోజు సోమలింగయ్య చారి (85) వృద్ధాప్యంతో సోమవారం మృతి చెందగా ఆయన పార్థివ దేహానికి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ పూలమాలవేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపి ఆర్థిక సహాయం అందించారు. పరామర్శించిన వారిలో ఏఎంసి డైరెక్టర్ ముత్యాల పూర్ణచందర్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి జానీ, వార్డు సభ్యులు సుంకరి ఓంకార్, బోగోజు సురేష్ బాబు, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, యాకయ్య, సంపత్, మహేందర్, ఆచారి, వేదాచారి,రామగిరి,రాంప్రసాద్, సోమయ్య, బ్రహ్మచారి, యాకూబ్ ఉన్నారు.

## నల్లబెల్లి ప్రధాన రోడ్డుపై దుమ్ము శుభ్రం చేయించిన సర్పంచ్



నల్లబెల్లి ,జనవరి 13, మేజర్ న్యూస్ సూర్య, నల్లబెల్లి మండల కేంద్రంలోని వచ్చి పోయే వాహనాల రద్దీతో దుమ్ము లేసి ప్రజా ఆరోగ్యాలకు ప్రమాదం కలుగుతుండడంతో గ్రామ సర్పంచ్ నాగేల్లి జ్యోతి ప్రకాష్ , ఉప సర్పంచ్ గుమ్మడి వేణు ఆధ్వర్యంలో నల్లబెల్లి ప్రధాన రోడ్డులో పేరుకుపోయిన దుమ్మును గ్రామపంచాయతీ సిబ్బంది , కూలీల చేత ఊడిపించారు. ఉప సర్పంచ్ గుమ్మడి వేణు వారి వెంట ఉండి పనులు చేయించారు . ఎప్పుడూ దుమ్ములేస్తూ ఉండడంవల్ల ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని పలువురు వారి దృష్టికి తీసుకురావడంతో సర్పంచు జ్యోతి ప్రకాష్, ఉప సర్పంచ్ గుమ్మడి వేణు, వార్డ్ మెంబర్లు స్పందించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

## కబడ్డీ లో గెలిచిన వారికి బహుమతుల ప్రధానం





ఆత్మకూరు జనవరి 13, మేజర్ న్యూస్ (సూర్య): మంగళవారం నీరుకుళ్ళ గ్రామంలో బిజెపి మాజీ మండల అధ్యక్షులు బలవంతుల రాజు తండ్రి బలవంతుల సదయ్య జ్ఞాపకార్థంగా నిర్వహించినటువంటి కబడ్డీ క్రీడోత్సవాలు 2026 లో భాగంగా విన్నర్ గా గెలుపొందిన మొదటి బహుమతి వంగర జట్టు రు.10,016 రెండవ బహుమతి దామెర జట్టు రు.5016 ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి బిజెపి పరకాల కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళిప్రసాద్ రావు బహుమతులను మరియు షీల్డ్ లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పి జయంత్ లాల్,బీజేపీ మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శంకర్,సముద్రాల రవి, ప్రజలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# దొనకొండలో విద్యుత్ శాఖ ప్రజాబాట

## - విద్యుత్ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజాబాట
## - దంతాలపల్లి ఏఈ ప్రవీణ్



దంతాలపల్లి,జనవరి 13 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని దొనకొండ గ్రామ పంచాయతీ ఆవరణలో విద్యుత్ శాఖ డిఈ రవి ఆదేశానుసారం గ్రామ సర్పంచ్ ఆవుల శ్రావణి – సురేష్ యాదవ్ అధ్యక్షతన ఏఈ ప్రవీణ్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రజాబాట కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఇందులో భాగంగా గ్రామ ప్రజలు,రైతుల నుంచి లూజులైన్,మిడిల్ పోల్ లైన్ ఎక్స్టెన్షన్, వ్యవసాయ మోటార్లు, గ్రామంలో ఇండ్ల మీది నుంచి వెళ్తున్న విద్యుత్తు లైన్లకు సంబంధించి, బిల్లులు ఎక్కువ తక్కువ రావడం, కరెంటు వైర్లపై నుంచి చెట్ల కొమ్మలకు సంబంధించి సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఏఈ ప్రవీణ్ మాట్లాడుతూ ప్రజాబాటలో తమ దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.విద్యుత్ ప్రమాదాలు జరగకుండా రైతులు జాగ్రత్తగా ఉండాలని, మోటార్లకు కెపాసిటర్లు అమర్చుకోవాలని సూచించారు. కెపాసిటర్లను అమర్చుకోవడం ద్వారా డిపిఆర్ పై అదనపు భారం పడదని,విద్యుత్ ఆదాతో పాటు నీటి లభ్యత ఎక్కువగా ఉంటుందన్నారు. రైతులు కెపాసిటర్లు కొనుక్కొని వచ్చిన తర్వాత విద్యుత్ సిబ్బందికి తెలియజేస్తే పొలం వద్దకు వచ్చి అమర్చుతారని తెలిపారు. మెరుగైన విద్యుత్ సరఫరా కోసం వినియోగదారులకు అంతరాయం లేని నిరంతర విద్యుత్ సరఫరా చేయడంతో పాటు విద్యుత్ వినియోగంలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, విద్యుత్ సమస్యలు ఎదురైతే వినియోగదారులు సంబంధిత అధికారులను,ఉద్యోగులను సంప్రదించడం, ఫిర్యాదులు చేయడం వంటి అంశాల పై కార్యక్రమంలో అవగాహన కల్పిస్తున్నామని, విద్యుత్ శాఖ అమలు చేస్తున్న నూతన సాంకేతిక విధానాల వినియోగం కూడా వివరిస్తున్నామని అన్ని గ్రామాల ప్రజలు,రైతులు ప్రజాబాట కార్యక్రమాన్ని సద్విని చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో ఎల్ఐ శ్రీను,ఏఎల్ఎం సాలయ్య,గ్రామ ప్రజలు,రైతులు పాల్గొన్నారు.

# వీరన్నకు భక్తిశ్రద్ధలతో లక్ష బిల్వార్చన



భీమదేవరపల్లి, జనవరి 13(మేజర్ న్యూస్ సూర్య): ప్రముఖ పుణ్యక్షేత్రం కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం వీరభద్ర స్వామికి ఆలయ అర్చకులు లక్ష బిల్వార్చన నిర్వహించారు. లోక కళ్యాణార్థం స్వామివారికి నిర్వహించే లక్ష బిల్వార్చన లో భాగంగా ముందుగా ఆలయ అర్చకులు స్వామి వారికి గణపతి పూజ, పుణ్యాహవచనం, నిత్యాపాసన, నిత్య హెూమాలు, హారతి, మంత్రపుష్పం గావించి లక్ష ప్రతులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంకాలం మహాన్యాసం, మహా లింగార్చన, జ్యోతిర్లింగార్చన, బిల్వార్చన గావించి తీర్థ ప్రసాద వితరణ చేసినట్లు ఆలయ అర్చకులు తెలిపారు. లక్ష బిల్వార్చన లో స్వామివారికి సమర్పించే ఒక్కొక్క త్రిదళం తో త్రిజన్మ పాప సంహారం జరుగుతుందని, తద్వారా కోరిన కోరికలు తీరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఇందులో ఆలయ చైర్మన్ బొజ్జపూరి అశోక్ ముఖర్జీ, ఈవో కిషన్ రావు, ఆలయ ఉప ప్రధాన అర్చకులు రాజయ్య, ముఖ్య అర్చకులు మొగిలిపాలెం రాంబాబు, శ్రీకాంత్, వినయ్ శర్మ ఉన్నారు.

# గృహ వ్యవసాయ వినియోగదారులకు ఉపముఖ్యమంత్రి శుభాకాంక్షలతో లేఖ

## - వ్యక్తిగత అడ్రస్‌లకు లేఖలను అందజేస్తున్న టీజీఎన్పిడీసీఎల్ అధికారులు



నెల్లికుదురు జనవరి 12 మేజర్ న్యూస్(సూర్య) గృహ వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు తెలంగాణరాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఆదేశాలతో నూతన సంవత్సర సంక్రాంతిశుభాకాంక్షలతో విద్యుత్ వినియోగదారులతో ప్రత్యక్షసంబంధాల ను బలోపేతం చేయడానికివిద్యుత్ పంపిణీసంస్థలు ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టాయి. మంగళవారం నూతన సంవత్సర సంక్రాంతిశుభాకాంక్షలతోమునీగలవీడు పరిధిలోగల3860గృహజ్యోతి లబ్ధిదారులు,3713 వ్యవసాయ విద్యుత్ వినియోగదారుల పేరుసర్వీస్ కనెక్షన్ నెంబర్ తోవ్యక్తిగతఅడ్రస్లకు టీజీఎన్పీడీసీఎల్ అధికారులు స్వయంగా వినియోగదారులగృహాలను సందర్శించి, లేఖలను అందజేశారు.అనంతరం మునిగలవీడు ఏఈ భార్గవి మాట్లాడుతూ ప్రభుత్వానికి విద్యుత్ వినియోగదారుల మధ్యప్రత్యక్ష సంబంధాలను బలోపేతం చేయడానికిఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. వినియోగదారుల పేరు సర్వీస్ నెంబర్లతో నేరుగా ఉపముఖ్యమంత్రి తెలిపిన శుభాకాంక్షలతోలేఖలను అందజేయడంపట్ల వినియోగదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలోలైన్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్,లైన్మెన్ రమేష్, సర్పంచ్ చైతన్య నాగరాజు,తుప్పతూరి రాజు,సతీష్ యాదవ్,శ్రీరంగం శ్రీను,శ్రీనివాస్, బోల్లికొండ నాగరాజు,చిదిరాల ఉపేందర్ పాల్గొన్నారు.

# ధరణీ, భూ భారతి వెబ్ సెట్‌లో ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టిన నిర్వహకులు

## - అయోమయంలో అన్నదాతలు
## - విషయం తెలుసుకున్న అధికారులు రైతులకు నోటీసు
## - మీరు ప్రభుత్వంకు తక్కువ డబ్బులు చెల్లించి పట్టాలు చేసుకున్నారు
## - మిగతా డబ్బులు చెల్లించాలి లేకపోతే పట్టాలు రద్దు చేస్తాం అని నోటీసులు



కొడకండ్ల, మేజర్ న్యూస్ (సూర్య)జనగామ జిల్లాలోని కొడకండ్ల మండల కేంద్రంలో, ప్రస్తుతం రాష్ట్ర లో దరణీ, భూభారతి ద్వారా ప్రభుత్వం కు వచ్చే ఆదాయం లో ఆడిట్ లేదని సర్కార్ చెప్పిన విషయం, కానీ స్థానిక తహసీల్దార్ ప్రభుత్వం నిధులులకు మీరు సరైన రుసుం చేలించలేదు, నిభంనలకు విరుద్ధంగా చేయించు కున్నారు,అని మిగతా రుసుం మీరు చెలించాలనీ, పట్టాఅయిన రైతులకు నోటిస్ ద్వారా ఆదేశాలు జారీ చేయడం తో రైతులు తహసీల్దార్ కార్యాలయంకు చేరుకోగా విషయం తెలిన స్థానిక పాత్రికేయులు తహసీల్దార్ కార్యలయంకు వెళ్లి తహసీల్దార్ కోల చంద్రమోహన్ వివరణ కోరగా జిల్లా అదికారులు 25మంది రైతుల, రిజిస్ట్రేషన్ డబ్బులు నిభంధన ప్రకారం, ప్రభుత్వ ఖాతాలో జమ కాలేదనీ కలెక్టర్ ఆదేశాల మేరకు ఆన్లైన్ రిపోర్ట్ తీసుకున్నామనీ, ఈ సందర్భంలో రికార్డు పరిశీలించి న తర్వాత 6రిజిస్ట్రేషన్ లు మంచివే అని బావించి, 19మంది కీ రికవరీ నోటీసులు అందచేమనీ, పైఅదికారులు ఏ ఆదేశాలు ఇచ్చిస్తే దానిని అమలు చేస్థాననీ పాత్రికేయికలకు వివరణ ఇచ్చారు.

# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా అరైవ్ అలైవ్

## - హెల్మెట్ ప్రాణాలను కాపాడే కవచం
## - ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతో ఉద్యమంలా ముందుకు సాగాలి
## - మండలంలో అన్ని గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు
## - ఎస్సై గిరిధర్ రెడ్డి



గూడూరు,జనవరి 13 మేజర్ న్యూస్ (సూర్య): రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా అరైవ్ అలైవ్ కార్యక్రమం అని ఎస్ఐ గిరిధర్ రెడ్డి అన్నారు ఈ సందర్భంగా మండల కేంద్రంలోని కన్యకా పరమేశ్వరి కళ్యాణమండపం లో మంగళవారం రోజున ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఎస్సై గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, డీజీపీ శివదర్ రెడ్డి నేత్రత్వంలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా అరైవ్ అలైవ్ అనే వినూత్న అవగాహన కార్యక్రమం చేపట్టారని అరైవ్ అలైవ్ అనేది కేవలం ఒక నినాదంగా పరిమితం కాకుండా, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతో ఒక ఉద్యమంలా ముందుకు సాగాలని ,ప్రతి వ్యక్తి సురక్షితంగా ఇంటికి చేరాలన్న ఆశ వారి కుటుంబ సభ్యుల్లో ఉంటుందని రోడ్డు ప్రమాదాల్లో ప్రాణ నష్టం జరిగితే, ఆ కుటుంబాల బాధను ఎవరూ తీర్చలేరని అలాంటి దుస్థితి మరెక్కడా జరగకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలి అని అన్నారు.రోడ్డు ప్రమాదాలు యాదృచ్ఛికంగా జరగవని, మన నిర్లక్ష్యం, అతివేగం,అజాగ్రత్త వల్లే ఎక్కువగా జరుగుతాయని తెలిపారు. హెల్మెట్ ధరించడం చలానాల నుంచి తప్పించుకోవడానికి కాదు, మీ ప్రాణాన్ని కాపాడే ఆయుధం అని ప్రతి వాహనదారుడు గ్రహించి తప్పనిసరిగా ధరించాలని సూచించారు.మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అనేక కుటుంబాలు తమ ప్రధాన ఆదారాన్ని కోల్పోయి వీధిన పడుతున్నాయని, ఆటో డ్రైవర్లు, ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానానికి చేర్చే బాధ్యతను గుర్తుంచుకోవాలని తెలిపారు. మొబైల్ ఫోన్ వినియోగం, అతివేగం, రాంగ్ రూట్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ చేయవద్దని హెచ్చరించారు.సేఫ్టీ ముఖ్యం మీ కోసం మీ కుటుంబ సభ్యులు ఇంటివద్ద ఎదురు చూస్తున్నారు అనే విషయాన్ని గుర్తుంచుకొని జాగ్రత్తగా ప్రయాణాలు చేయాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో గూడూరు సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కొమ్మాలు నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డి, మండలంలోని వాహనదారులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో కరెంటు షాక్‌కు గురైన వ్యక్తి

## - వాటర్ మాన్ స్థంభం ఎక్కించిన వైనం
## - వీధి దీపాల కోసం స్తంభమెక్కిన వాటర్ మెన్



కొడకండ్ల, జనవరి 13 మేజర్ న్యూస్ (సూర్య) : మంగళవారం పాకాల గ్రామంలో వీధిలైట్లు వేయడం గురించి కాంట్రాక్టర్ చేయవలసిన పనిని అవగాహన లోపంతో సర్పంచి నిర్ణయము మేరకు వాటర్ మిన్ను స్తంభాలు ఎక్కించి లైట్లు వేస్తుండగా ప్రమాదానికి గురైనాడు ఇప్పుడు అతని ఆరోగ్య పరిస్థితి విషమంగా మారింది అతనిని ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స చేస్తున్నారు.దీనికి పూర్తి బాధ్యతగా స్థానిక సర్పంచ్ మరియు ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ బాధ్యత వహించి తగిన చికిత్స అందించి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.